


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :211 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 05 - ఫిబ్రవరి - 2026

# తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఎయిడ్స్ మరణాలు..




2020-24 మధ్య కాలంలో ఎయిడ్స్ కారణంగా
దేశ వ్యాప్తంగా 1.81 లక్షల మంది మృతి
ఏపీలో 32,642 మంది... తెలంగాణలో 11,498 మంది మృతి
విదేశీ తరహా జీవనశైలి వల్ల ఐటీ రంగంలో విస్తరిస్తున్న వైరస్

అమరావతి : ఏపీ, తెలంగాణల్లో ఎయిడ్స్ మరణాలు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయి. గత ఐదేళ్లలో హెచ్ఐవీ బారిన పడి మరణించిన వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం... 2020-2024 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 1.81 లక్షల మంది హెచ్ఐవీ కారణంగా చనిపోయారు. వీరిలో తెలుగు రాష్ట్రాల్లో మరణించిన వారి సంఖ్య 44,140గా ఉంది. మిగతా..2లో

# బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయి



బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద ఉన్న ఆయుధాలు
తమ సైన్యంలో కూడా లేవన్న ఆసిఫ్
ఈ ఆయుధాలు వారికి ఎక్కడి నుంచి
వస్తున్నాయన్న పాక్ రక్షణ మంత్రి
వీరిపై పాక్ సైన్యం పూర్తి స్థాయిలో దాడి చేస్తుందని వెల్లడి

హైదరాబాద్: పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బలూచిస్థాన్‌లో జరుగుతున్న తిరుగుబాటు దాడులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) తిరుగుబాటుదారుల దగ్గర అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయని, అవి పాక్ సైన్యంలో కూడా లేవని ఆయన జాతీయ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. మిగతా..2లో

## తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు




- ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని ఆరోపణ
- హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతుంటే నోరు మెదపడం లేదని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని విమర్శలు

## మీ జాతికే ఆయన 'జాతిపిత' ప్రజలకు కాదు..

# కేసీఆర్‌పై ధ్వజమెత్తిన సీఎం రేవంత్

- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు.
- మీ జాతికే ఆయన 'జాతిపిత' ప్రజలకు కాదు.. కేసీఆర్‌పై ధ్వజమెత్తిన సీఎం రేవంత్




హైదరాబాద్: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీ లకు డిపాజిట్లు కూడా రావని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. ఇవాళ నల్గొండ జిల్లా మిర్యాలగూడ పర్యటనలో భాగంగా గూడూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన చేసి, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడా వివక్ష చూపడం లేదన్నారు. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లను పేదలకు ఇస్తామని చెప్పారు. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యతను తానే తీసుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు.

మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు మీడియా అకాడమీ ఆర్థిక సాయం

బీఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కు ఉందా..

గత ప్రభుత్వం నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్-ఎల్‌బీసీ పనులను పూర్తిగా పక్కన పెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. నల్గొండ ప్రజలు విషపు నీరు తాగడానికి కారణం బీఆర్ఎస్ పార్టీనే అని ధ్వజమెత్తారు. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్-ఎల్‌బీసీ పనులు చేపట్టామని.. అదే సమయంలో దురదృష్టవశాత్తూ 8 మంది చనిపోయారని

## కేటీఆర్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన బండి సంజయ్

- నా జోలికి వస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా అని హెచ్చరిక
- సిరిసిల్లను కేటీఆర్ నాశనం చేశారన్న బండి సంజయ్
- తనపై వేల కేసులు పెట్టించారని మండిపాటు
- తనకు భయపడి సిరిసిల్లలోనే మకాం వేశారని ఎద్దేవా



హైదరాబాద్: మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను, నాడు మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ పక్కదోవ పట్టించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నిధులను పక్కదారి పట్టించి వరదల్లో సిరిసిల్ల మునిగేలా చేశారని విమర్శించారు. సిరిసిల్లను కేటీఆర్ నాశనం చేశారని అన్నారు. వరదలు వస్తే సిరిసిల్లలో పలు కాలనీలు నీట మునుగుతాయని... కలెక్టరేట్ కూడా మునిగి, జిల్లా కలెక్టర్ ట్రాక్టర్ లో రావాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. మిగతా..2లో

## ప్రధాని మోదీకి జనరల్ నరవణే రాసిన పుస్తకం అందజేస్తా




- ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ
- డోక్లాం వివాదం సమయంలో మోదీ తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని ఆరోపణలు

ఢిల్లీ: జనరల్ నరవణే రాసిన పుస్తకం వివాదం చెలరేగిన వేళ ప్రధాని నరేంద్ర మోదీకి స్వయంగా ఆ బుక్ ను అందజేస్తానని వెల్లడించారు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో మిగతా..2లో

## బంగాల్ ను టార్గెట్ చేస్తున్నారు,

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- ఓటర్ల జాబితా సవరణ పై సర్వోన్నత న్యాయస్థానంలో హైడ్రామా
- ధర్మాసనం ముందు స్వయంగా వాదించిన ముఖ్యమంత్రి




ఢిల్లీ: ఐఆర్ పేరుతో అణిచివేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారని, ఎస్ ఐఆర్ ప్రక్రియ కేవలం తమ రాష్ట్రంలో అసలైన ఓటర్లను తొలగించడానికే ఉపయోగపడుతోందని ఆరోపించారు. బంగాల్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ( ప్రక్రియపై ఆమె సుప్రీంకోర్టు వేదికగా వాదనలు వినిపించారు. బుధవారం జరిగిన విచారణలో ఆమె స్వయంగా ధర్మాసనం ముందుకు వచ్చి మాట్లాడారు. ఆమె విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, కేంద్ర ఎన్నికల సంఘానికి, బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారికి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 9వ తేదీలోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రి ఇలా నేరుగా కోర్టులో వాదనలు వినిపించడం అత్యంత అరుదైన విషయం.

## మణిపూర్‌లో రాష్ట్రపతి

# పాలన ఎత్తివేత

- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేస్తూ గెజిట్ విడుదల
- మణిపూర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న ఖేమ్‌చంద్ సింగ్
- సాయంత్రం సీఎంగా ప్రమాణం చేయనున్న ఖేమ్‌చంద్ సింగ్




ఢిల్లీ: మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ముగిసింది. ఈ మేరకు రాష్ట్రపతి పాలన ఎత్తివేస్తూ కేంద్ర హోం శాఖ గెజిట్ విడుదల చేసింది. ఆర్టికల్ 356 (2) ప్రకారం రాష్ట్రపతి తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. మణిపూర్ నూతన సీఎంగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. మరోవైపు మణిపూర్ నూతన ముఖ్యమంత్రిగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ సాయంత్రం 6గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. మణిపూర్ ఎన్ డీఏ శాసనసభాపక్ష నేతగా ఆయన ఎన్నికయ్యారు.

## హిందూ ద్రోహి వైసీపీ..

### జనసేన నేత నాగబాబు కీలక వ్యాఖ్యలు




- హిందూ ద్రోహి వైసీపీ అంటూ జనసేన సీనియర్ నేత, ఎమ్మెల్సీ నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.
- వైసీపీపై ఫైర్ అవుతూ బుధవారం నాడు నాగబాబు ఓ వీడియోను విడుదల చేశారు.

అమరావతి, ఫిబ్రవరి 04: హిందూ ద్రోహి వైసీపీ అంటూ జనసేన సీనియర్ నేత, ఎమ్మెల్సీ నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీపై ఫైర్ అవుతూ.. బుధవారం నాడు నాగబాబు ఓ వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో.. 'ఆది శంకరుల అద్వైతం. నేను పరమాత్మను నమ్ముతాను. హిందుత్వం అనేది ఒక ధర్మం. ఇది జియోగ్రాఫికల్ ఐడెంటిటీ. ఈ పుణ్య భూమిలో పుట్టిన ప్రతిఒక్కరూ హిందువే. నా ధర్మాన్ని గౌరవిస్తూ.. ఇతరులను కించపరచకుండా బతుకుతాను.

## దేశ సినీ పరిశ్రమకు హైదరాబాద్‌ను

# కేంద్రంగా మారుస్తాం

దేశ సినీ పరిశ్రమకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చడమే లక్ష్యమన్న భట్టి

సమాజం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు గద్దర్ అని వ్యాఖ్యలు

ప్రజా ప్రభుత్వం సినీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అవార్డులు పునరుద్ధరించిందని వెల్లడి

కమర్షియల్ అంశాలతో పాటు సామాజిక సందేశం ఉన్న చిత్రాలకు ప్రాధాన్యం అని స్పష్టం

ఉగాది రోజున ఘనంగా గద్దర్ సినిమా అవార్డుల ప్రదానోత్సవం అని ప్రకటన



హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఉన్న సినీ పరిశ్రమకు హైదరాబాద్‌ను ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. బుధవారం నాడు సచివాలయంలో గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలుగు సినీ పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. ముంబై, చెన్నై, కోల్‌కతా వంటి నగరాల్లో సినీ పరిశ్రమ విస్తరణకు అవకాశాలు పరిమితంగా ఉన్నాయని, కానీ అన్ని భాషల పరిశ్రమలు హైదరాబాద్‌లో అభివృద్ధి చెందడానికి అనేక సానుకూల అంశాలు ఉన్నాయని భట్టి విశ్లేషించారు. సకల భాషల చిత్ర పరిశ్రమలు హైదరాబాద్‌కు తరలివస్తే మిగతా..2లో

## రెండున్నర గంటలపాటు సాగిన చంద్రబాబు,

# పవన్ కల్యాణ్ సమావేశం

- ముగిసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- వైసీపీ కుట్రలు, కూటమి సమన్వయంపై ప్రధానంగా చర్చ
- రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్ పదవుల భర్తీపై సమాలోచనలు
- క్షేత్రస్థాయిలో ఉమ్మడి కార్యాచరణకు నిర్ణయం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య అమరావతిలో జరిగిన కీలక భేటీ ముగిసింది. మిగతా..2లో

విజేత
గురువారం- 05 - ఫిబ్రవరి - 2026

## మొదటి పేజీ తరువాయి

## దేశ సినీ పరిశ్రమకు హైదరాబాద్‌ను కేంద్రంగా మారుస్తాం

రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లకు, రచయితలకు, దర్శకులకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ సినీ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారనుందని, ఇందుకు సంబంధించిన బ్లూప్రింట్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోందని వెల్లడించారు. గత ప్రభుత్వం దశాబ్దాలుగా సినిమా అవార్డులను నిర్లక్ష్యం చేసిందని, కానీ తమ ప్రభుత్వం సినీ రంగానికి తిరిగి పురస్కారాలు అందించి ప్రోత్సహిస్తోందని భట్టి వివరించారు. సమాజం కోసం, కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని ఆయన కొనియాడారు. తెలంగాణ కళలు, సంస్కృతి, విప్లవ స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వ్యక్తి గద్దర్ అని, అందుకే ఆయన పేరు మీద గత ఏడాది నుంచి అవార్డులు అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డుల ఎంపిక ఉంటుందని భట్టి హామీ ఇచ్చారు. గద్దర్ అవార్డుకు ఎంపికయ్యే సినిమాల్లో వాణిజ్య అంశాలతో పాటు బలమైన సామాజిక సందేశం ఉండేలా చూడాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఈ నెల 6 నుంచి అవార్డుల స్క్రీనింగ్ ప్రారంభమవుతుందని, ఫిబ్రవరి 19న ఉగాది పర్వదినం నాడు అవార్డుల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ఐ అండ్ పీఆర్ కమిషనర్ ప్రియాంక, ఎఫ్‌డీసీ ఈడీ కిశోర్ బాబుతో పాటు సినీ ప్రముఖులు తనికెళ్ల భరణి, కేఎస్ రామారావు, రోజా రమణి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 2026-27 ఏపీ బడ్జెట్.. పయ్యావుల కీలక చర్చలు..

అచ్చెన్నాయుడు, అనితలతో వరుస సమావేశాలు జరిపారు. ఈ సమావేశాల్లో ఆయా శాఖలకు నిధుల కేటాయింపులు, ప్రాధాన్యతలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. వివిధ శాఖల మంత్రులు తమ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రికి సమర్పించారు. సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటాయించేలా ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను రూపొందిస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించేలా బడ్జెట్ కూర్పు సాగుతోంది. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కేటాయింపులు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారిశ్రామిక ప్రోత్సాహకాల చెల్లింపులకు ఎస్క్రో ఖాతాలు తెరుస్తామని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు సమాచారం. తల్లికి వందనం, దీపం-2.0, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. వివిధ వర్గాలకు అందించే సంక్షేమ పథకాలకూ రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించనున్నట్లు తెలుస్తోంది. రోడ్ల అభివృద్ధిపైనా ఈ బడ్జెట్‌లో ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పాత హోల్స్ రోడ్లు, కొత్త రోడ్ల నిర్మాణానికి ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. హార్టికల్చర్ రంగ అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు, లాజిస్టిక్స్ సెక్టార్ వృద్ధిపై సర్కార్ ప్రత్యేక ఫోకస్ పెట్టనుంది. అంతేకాకుండా, జల్ జీవన్ మిషన్ పథకాన్ని వేగవంతం చేసేందుకు తగిన ప్రణాళికలు, నిధుల కేటాయింపులు జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బడ్జెట్ కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం (ఫిబ్రవరి 3) చర్చలు జరిపారు. అలాగే మిగిలిన శాఖల మంత్రులతోనూ త్వరలో సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఎయిడ్స్ మరణాలు..

ఏపీలో 32,642 మంది చనిపోగా... తెలంగాణలో 11,498 మంది మృతి చెందారు. మరో షాకింగ్ విషయం ఏమిటంటే... ఐటీ రంగంలో హెచ్ఐవీ వైరస్ విస్తృతంగా వ్యాపిస్తోంది. ఈ విషయాన్ని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ వ్యవస్థ వెల్లడించింది. విదేశీ తరహా జీవనశైలికి అలవాటు పడటం ఐటీ రంగంలో హెఐవీ వ్యాప్తి కావడానికి కారణమవుతోందని తెలిపింది. ఈ రంగంలో హెచ్ఐవీ పరీక్షల సంఖ్యలను పెంచాల్సి ఉందని సూచించింది.

## కేటీఆర్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన బండి సంజయ్

పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కేటీఆర్ తనపై వేల కేసులు పెట్టించారని బండి సంజయ్ మండిపడ్డారు. ఇప్పుడు కోర్టుల నుంచి నోటీసులు పంపిస్తున్నారని దుయ్యబట్టారు. నా జోలికి వస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా అని హెచ్చరించారు. నీ అరాచకాలు, నీ నీచ పనులు బయటపెడతానని అన్నారు. తనకు భయపడి సిరిసిల్లలోనే కేటీఆర్ మకాం వేశారని ఎద్దేవా చేశారు. ఓటుకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో బలవంతంగా ఏడు గ్రామాలను కలిపి... అక్కడి పేదలకు ఉపాధి హామీ పనులు లేకుండా చేశారని మండిపడ్డారు. సిరిసిల్లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల వివరాలను కేటీఆర్ సహా అందరికీ పంపిస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని... మీరు ఓటు వేస్తే, తాను సిరిసిల్లను అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వ్యభిచారం చేస్తోందని సంజయ్ అన్నారు. పార్టీ మారినట్టు అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ... స్పీకర్ కేసు కొట్టేయడం దారుణమని చెప్పారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి... చరిత్రహీనులు కావద్దని సూచించారు.

### మీ జాతికే ఆయన 'జాతిపిత' ప్రజలకు కాదు..

## కేసీఆర్‌పై ధ్వజమెత్తిన సీఎం రేవంత్

పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ పనులు ఆగితే మామ అల్లుళ్లు దావత్‌లు చేసుకున్నారని ఆరోపించారు. నల్గొండపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్‌కు అసలు ఓటు అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు.

మున్సిపల్ ఎన్నికల వేళ రైతులకు తీపికబురు.. రైతు భరోసాపై సీఎం రేవంత్ కీలక ప్రకటన

### ఎర్రవెల్లి, జన్వాడ ఫామ్‌హౌస్‌లు ప్రజలకు ఇస్తారా..

ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కు నోటీసులు ఇస్తే.. జాతిపితకు నోటీసులు ఇస్తారా? అని ప్రశ్నిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, కృష్ణారావు వంటి నేతలకు ఆయన జాతిపిత కావచ్చు.. కానీ ప్రజలకు ఆయనతో ఏం పని అని మండిపడ్డారు. నేరాలు, ఘోరాలు చేస్తే పోలీసులు ముసుగు వేసి పట్టుకుని వస్తారని.. హరీశ్ రావు, కేటీఆర్‌లను కూడా ముసుగు వేసి పట్టుకుని రావాల్సిందని అన్నారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే తెలంగాణ జాతికి ఇచ్చినట్లుగా చెబుతున్నారని, అలా అయితే ఎర్రవెల్లి జన్వాడ ఫామ్‌హౌస్‌లు ప్రజలకు ఇస్తారా అని ప్రశ్నించారు. వేల కోట్లు కొల్లగొట్టిన సొమ్ములో నిరుద్యోగులకు ఏమైనా ఇస్తారా అని నిలదీశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు అన్నీ అనుభవించారని.. కానీ తెలంగాణ సమాజానికి ఏమైనా ఇచ్చారా? అని ధ్వజమెత్తారు. తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతారు కానీ.. కేసీఆర్ ఎలా అవుతారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ తల్లి అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు

హైదరాబాద్: రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరిగే దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. మహబూబ్ నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన 'విజయ సంకల్ప్' సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపడం లేదని, ఆలయాల భూములు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎందరో పోరాడారని అన్నారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు చూస్తోందని అన్నారు. బలహీనవర్గాలకు న్యాయం జరగలేదని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత విధిస్తోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని అన్నారు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ చెల్లించవలసి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,400 కోట్లకు పైగా కేటాయించామని, మూడు హైస్పీడ్ రైల్ రైళ్లను ఇచ్చామని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోందని అన్నారు. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.

## బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయి

ఆసిఫ్ మాట్లాడుతూ, తిరుగుబాటుదారుల దగ్గర ఒక్కొక్కటి రూ.20 లక్షల విలువైన రైఫిల్స్, 4,0005,000ల డాలర్ల విలువైన థర్మల్ వెపన్ సైట్స్, నైట్ విజన్ డివైసెస్ ఉన్నాయని వెల్లడించారు. "ఇలాంటి రైఫిల్ మన సైన్యంలో లేదు. ఈ అమెరికన్ ఆయుధాలు వారికి ఎక్కడి నుంచి వస్తున్నాయి ఎవరు డబ్బు చెల్లిస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. బలూచ్ తిరుగుబాటుదారుల నాయకత్వం ఆఫ్ఘనిస్థాన్‌లో ఉందని, అక్కడి నుంచే తిరుగుబాటుదారులకు మద్దతు అందుతోందని ఆసిఫ్ ఆరోపించారు. బలూచిస్థాన్ ప్రావిన్స్ పరిమాణం పెద్దది కావడం, తిరుగుబాటుదారులు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఉపయోగించడం వల్ల భద్రతా బలగాలు కష్టపడుతున్నాయని ఆయన ఒప్పుకున్నారు. పాకిస్థానీ పంజాబీలను బీఎల్ఏ టార్గెట్ చేస్తోందని ఆసిఫ్ తెలిపారు. "వీరితో చర్చలు జరపలేము. పాక్ సైన్యం పూర్తి స్థాయిలో వారిపై దాడి చేస్తుంది" అని హెచ్చరించారు.

# హిందూ ద్రోహి వైసీపీ.. జనసేన నేత నాగబాబు కీలక వ్యాఖ్యలు

### మొదటి పేజీ తరువాయి



అలానే అర్చకుల జీతభత్యాల గురించి నేను శాసనమండలిలో మాట్లాడాను' అని నాగబాబు తెలిపారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దారుణ ఘటనలను నాగబాబు ప్రస్తావించారు. '2020 సెప్టెంబర్ 6న అంతర్వేది రథం దగ్ధమైన రోజు. ఆనాటి వైసీపీ ప్రభుత్వం ఉద్యమాలకు తలొగ్గి కేసును సీబీఐకి అప్పగిస్తామని చెప్పింది. 2023లో ఆర్టీఐ కింద దరఖాస్తు చేస్తే.. అంతర్వేది కేసును అసలు తాము విచారణ చేయలేదని సీబీఐ వివరించింది. అంటే వైసీపీ నేతలు చేసిన ప్రకటనను అమలు చేయకుండా మోసం చేశారని తేలిపోయింది. మసి పూసి మారేడు కాయ చేయడంలో నిపుణులైన వైసీపీ నేతలు దీనిపై ఎందుకు మాట్లాడరు. అవతలి వారి వ్యక్తిగత జీవితాలపై వారికి ఉన్న ఆసక్తి.. హిందూ ఆలయాలపై ఎందుకు ఉంటుంది. రామతీర్థం రాముడు మనకు దైవం.. డిసెంబర్ 2020లో రాముడు తల నరికినా వైసీపీ ప్రభుత్వంలో చర్యలు లేవు. నామ్ కే వాస్తగా కేసులు పెట్టి.. చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో దోషులను శిక్షించలేదు. మీరు, మీ మంత్రులకు ఇతర వ్యక్తుల సినిమాలపై రివ్యూలు ఇచ్చే శ్రద్ధ రాముడిపై ఎందుకు ఉంటుంది' అని ఆయన అన్నారు. 'అయోధ్యలో రామమందిరం కల సాకారం అయితే.. చంద్రబాబు, పవన్ వెళ్లి పాలు పంచుకున్నారు. నేడు హిందువులపై ఎక్కడ లేని ప్రేమ వలక పోస్తున్న ఆ నాయకుడు అయోధ్యపై ఒక్క పోస్టు అయినా పెట్టారా. వెళ్లలేక పోయినా కనీసం స్పందిస్తూ.. ప్రకటన అయినా విడుదల చేశారా?. పేదల నుంచి కోటీశ్వరుల వరకు అందరూ తిరుమల వెంకన్నను దర్శనం చేసుకోవాలని చూస్తారు. అటువంటి కొండపై వసతుల ఛార్జీలు ఇష్టం వచ్చినట్లు పెంచేశారు. ఇది సామాన్యులకు భగవంతుడిని దూరం చేయడం కాదా?. మాఫియా కోసం పేద ప్రజలను వెంకన్న స్వామికి అందకుండా చేస్తారా . కూరగాయలు బేరమాడినట్లు సేవల పెంపులో వైసీపీ నేత సుబ్బారెడ్డి బేరం ఆడిన విధానం అందరూ చూశారు. తిరుమలపై నువ్వు చేసిన దోపిడీ అంతా ఇంతా కాదు.. టీటీడీ కామన్ గుడ్ ఫండ్ ఇచ్చే కంట్రిబ్యూషన్ రూ.2.50 కోట్లు ఉండేది.. రూ.50 కోట్లకు ఒకేసారి పెంచేశావు' అని నాగబాబు విమర్శించారు. 'తిరుపతిలోనే కాదు.. ఎక్కడ కొండ కనిపించినా గుండు కొట్టేయడమే మీకు అలవాటు. డిక్లరేషన్ ను గౌరవించడం మన సంప్రదాయం. అయినా బాధ్యత గురించి వైసీపీ నేతలకు చెప్పడం చెవిటోడి చెవిలో శంఖం ఊదినట్లే. పవన్ కల్యాణ్ తన సతీమణి, పిల్లలను తీసుకెళ్లినప్పుడు, అలానే మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం డిక్లరేషన్ ఇచ్చారు. అబ్దుల్ కలాం కంటే నువ్వు గొప్పోడివా.. నీ మంత్రి వచ్చి తిరుమల నీ అమ్మ మొగుడు కట్టాడా అంటాడా... అలా తలపొగరుతో మాట్లాడినందుకే 151 మధ్యలో 5 తీసేసి 11 సీట్లే ఇచ్చారు. అయినా నువ్వేమైనా మారావా.. డిక్లరేషన్ అడిగారని తిరుమల పర్యటన మానుకున్న చరిత్ర నీది. సెక్యులర్, రిలీజియస్ ప్లేస్‌లకు తేడా తెలియని వ్యక్తివి నువ్వు. తిరుమల కల్తీ ఉదంతంలో అబద్ధాలు చెబుతున్నారు' అంటూ వైసీపీపై నాగబాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రెండున్నర గంటలపాటు సాగిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశం

### మొదటి పేజీ తరువాయి



ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, కూటమి పక్షాల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా, వైసీపీ అనుసరిస్తున్న వైఖరి పైనే ఈ సమావేశంలో ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కుల రాజకీయాలను రెచ్చగొట్టడం ద్వారా వైసీపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని, ఆ పార్టీ పన్నుతున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. వైసీపీ ట్రాప్‌లో పడకుండా కూటమి శ్రేణులను అప్రమత్తం చేసేందుకు ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరువురు నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు. ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు పరిపాలనాపరమైన విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. త్వరలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల భర్తీపై నేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. అలాగే, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపై కూడా సమాలోచనలు జరిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం వంటి అంశాలపై వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలని, ఇందుకోసం కూటమిలోని మూడు పార్టీల నేతలు కలిసి ఉమ్మడి మీడియా సమావేశాలు నిర్వహించాలని పవన్ సూచించినట్లు సమాచారం. రాబోయే 15 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగేలా పటిష్టమైన భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలనే దిశగా కూడా వీరి మధ్య చర్చలు సాగినట్లు తెలుస్తోంది. నిన్న కేబినెట్ భేటీకి ముందు చంద్రబాబు, పవన్ క్లుప్తంగా మాట్లాడుకున్నప్పటికీ, అన్ని అంశాలపై విపులంగా చర్చించేందుకు ఈరోజు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత

### మొదటి పేజీ తరువాయి



ఢిల్లీలోని మణిపూర్ భవన్‌లో మంగళవారం రాష్ట్ర ఎన్ డీఏ భాగస్వామ్య పక్షాల భేటీ జరిగింది. దీఫ్రా, ఛీఫ్రా, ఛీఫ్రీ ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర మీరాలు హాజరయ్యారు. వారంతా ఖేమ్‌చంద్‌ను తమ నేతగా ఎన్నుకున్నారు. అంతకుముందు మంగళవారం మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యేలు ఢిల్లీలోని తమ పార్టీ ప్రధాన కార్యాలయంలో సమావేశమై ఖేమ్‌చంద్‌ను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి అనారోగ్య కారణాల వల్ల ఇద్దరు ఎమ్మెల్యేలు హాజరుకాకపోగా, మిగిలిన బీజేపీ శాసన సభ్యులందరూ హాజరయ్యారు. ఆ సమావేశంలో మాజీ సీఎం ఎన్ .బీరెన్ సింగ్ , అసెంబ్లీ స్పీకర్ సత్యవ్రత సింగ్ , రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు ఎ.శారదా దేవి, కేంద్ర పరిశీలకు తరుణ్ చుగ్, సంబిత్ పాత్రా పాల్గొన్నారు.

ఎవరీ ఖేమ్‌చంద్ సింగ్?

మైతేయ్ వర్గానికి చెందిన ఖేమ్ చంద్ సింగ్ 2017, 2022లో వరుసగా రెండు సార్లు సింగ్జమేయి అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తైక్వాండోలో ప్రావీణ్యమున్న ఖేమ్‌చంద్, 2017 నుంచి 2022 వరకు మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 2022 అసెంబ్లీ ఎన్నికల తరువాత బీరెన్ సింగ్ తన మంత్రివర్గంలోకి ఖేమ్ చంద్ ను తీసుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ , మున్సిపల్ పరిపాలన, గృహ నిర్మాణం, విద్య సహా పలు కీలక శాఖల మంత్రిగా పనిచేశారు. రాష్ట్రపతి పాలన విధించే వరకు ఆయన ఆయా శాఖల మంత్రిగా కొనసాగారు. మణిపూర్‌లోని మూడు కీలక సామాజిక వర్గాలతోనూ సత్సంబంధాలు కలిగి ఉండటం ఖేమ్‌చంద్‌కు కలిసొచ్చినట్లు తెలుస్తోంది.

### ఉపముఖ్యమంత్రిగా కుకీ మహిళా నేత

కాగా, మణిపూర్ కొత్త ప్రభుత్వంలో కుకీ మహిళా నాయకురాలు, మాజీ మంత్రి నెమ్చా కిప్గెన్ ఉపముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. నాగాలకు చెందిన ఎమ్మెల్యేను మరో డిప్యూటీ సీఎంగా ఉంచాలన్న ప్రతిపాదన కూడా ఉన్నట్లు సమాచారం. బీజేపీ ఇక్కడ చాలా వ్యూహాత్మకంగా ఒక మైతేయ్ తెగ నుంచి ముఖ్యమంత్రిని, కుకీ తెగ నుంచి డిప్యూటీ సీఎంను ఎంపిక చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇది కుకీ వర్గంలో ఉన్న అసంతృప్తిని తగ్గించే ప్రయత్నంగా భావించవచ్చు.

### రెండు జాతుల వైరంతో ఘర్షణలు

2023లో రెండు జాతుల మధ్య ఘర్షణ చెలరేగడంతో మణిపూర్ అట్టుడికింది. ఈ హింసాత్మక ఘర్షణల వల్ల కనీసం 260 మందికి పైగా మరణించగా, వేలాది మంది పూర్తిగా నిరాశ్రయులు అయ్యారు. ఈ ఘర్షణలు ఏమాత్రం చల్లారకపోవడంతో, గతేడాది ఫిబ్రవరిలో బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఫలితంగా అక్కడ రాష్ట్రపతి పాలన విధించారు. ఇలా మణిపూర్ లో 2025 ఫిబ్రవరి 13 నుంచి రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. దీంతో 60 మంది సభ్యుల అసెంబ్లీని అప్పటి నుంచి సుప్తచేతనావస్థలో ఉంచారు. అయితే గత కొన్ని నెలలుగా బీజేపీ కేంద్ర నాయకత్వం మైతెయ్, కుకీ ఎమ్మెల్యేలతో నిరంతరం చర్చలు జరుపుతూ వచ్చింది. ముఖ్యంగా డిసెంబర్ 14న ఢిల్లీలో ఇరువర్గాల ఎమ్మెల్యేలతో జరిపిన సమావేశం అనంతరం శాంతి దిశగా అడుగులు పడ్డాయి. ఈ నేపథ్యంలో మణిపూర్‌లో తిరిగి ప్రభుత్వం ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రపతి పాలనను ఎత్తివేశారు.

# ప్రధాని మోదీకి జనరల్ నరవణే రాసిన పుస్తకం అందజేస్తా

### మొదటి పేజీ తరువాయి

విపక్ష నేత రాహుల్ గాంధీ. 2020లో భారత్-చైనా సరిహద్దు వివాదం సమయంలో ప్రధాని మోదీ తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని మండిపడ్డారు. డోక్లాం ప్రతిష్ఠంభన బాధ్యతను అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణెపైకి నెట్టేశారని విమర్శించారు. పార్లమెంట్ వెలుపల మీడియాతో రాహుల్ మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఆ సమయంలో రాహుల్ ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె రాసిన బుక్‌ను చేతిలో పట్టుకున్నారు. చైనా దురాక్రమణపై భారత సైన్యం మాజీ అధిపతి ఎంఎం నరవణె రాసిన బుక్‌ను ప్రధాని మోదీకి అందజేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఆ పుస్తకంలోని విషయాలు లద్దాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నిజాలను వెల్లడిస్తాయన్నారు. "ఈ బుక్ అసలు లేదని, స్పీకర్, కేంద్ర ప్రభుత్వం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు. దేశంలోని ప్రతి యువకుడు ఈ పుస్తకం ఉందని గమనించాలి. లద్దాఖ్‌లో ఏం జరిగిందో నరవణె పూర్తి వివరాలను ఈ బుక్‌లో రాశారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన బుక్ భారత్‌లో ప్రచురించడానికి ప్రభుత్వం అనుమతించడం లేదు. ఈ బుక్ విదేశాల్లో ప్రచురితమైంది." అని రాహుల్ స్పష్టం చేశారు. "ప్రధాని మోదీ బుధవారం లోక్‌సభకు వస్తారని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే మోదీకి సభకు వస్తే నేను నేరుగా వెళ్లి ఆయనకు నరవణె రాసిన పుస్తకాన్ని ఇస్తాను. తద్వారా ఆ పుస్తకాన్ని చదివి మోదీ నిజాలను తెలుసుకుంటారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ నరవణె రాసిన బుక్ లద్ధాఖ్‌లో జరిగిన ఘటనలను వివరిస్తుంది. దీనిని ముఖ్యంగా దేశంలోని యువత చదవాలి. కైలాష్ రిడ్జ్ ప్రాంతంలో చైనా దళాలు, వారి ట్యాంకుల మోహరింపు గురించి ఈ బుక్‌లో నరవణె హైలెట్ చేశారు. "

### రాహుల్ గాంధీ, లోక్‌సభలో విపక్ష నేత

చైనా ట్యాంకులు కైలాష్ రిడ్జ్ వద్దకు చేరుకున్నప్పుడు అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ నరవణె వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సంప్రదించారని రాహుల్ తెలిపారు. అప్పుడు నరవణెకు రాజ్‌నాథ్ సరైన సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. ఆ తర్వాత నరవణె విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌ను సంప్రదించారని, అప్పుడూ స్పష్టమైన స్పందన రాలేదన్నారు. ఆ తర్వాత రాజ్‌నాథ్ టాప్ (ప్రధాని మోదీని ఉద్దేశించి)ను అడుగుతానని చెప్పారని ఆరోపించారు. చైనా బలగాలు భారత భూభాగంలోకి ప్రవేశించినప్పటికీ, స్పష్టమైన అనుమతి లేని పక్షంలో భారత బలగాలు కాల్పులు జరపకూడదనేది ఆ సమయంలో టాప్ నుంచి అందిన స్టాండింగ్ ఆర్డర్ అని రాహుల్ ఆరోపించారు. "చైనా బలగాలు భారత భూభాగంలోకి వచ్చినా, తమ అనుమతి లేకుండా వారిపై కాల్పులు జరపకూడదని 'టాప్' స్టాండింగ్ ఆర్డర్. అయితే అప్పటి సైన్యాధిపతి నరవణె భారత భూభాగంలోకి వచ్చిన చైనా ట్యాంకులపై కాల్పులు జరపాలనుకున్నారు. అయితే మోదీ మీకు ఏది సరైనదని అనిపిస్తే అది చేయండన్నట్లు సందేశం ఇచ్చారు. అందుకే ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ నరవణె తన పుస్తకంలో తాను ఒంటరినయ్యాని రాసుకొచ్చారు. అంటే మోదీ తన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించలేదని అర్థం. ప్రధాని మోదీ ఈ సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించాలి. లద్ధాఖ్ ప్రతిష్టంభన సమయంలో తన పాత్రను దేశ ప్రజలకు వివరించాలి. దేశానికి జాతీయ భద్రత విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరం." అని రాహుల్ పేర్కొన్నారు.

### రాహుల్ వర్సెస్ కేంద్ర మంత్రి

మరోవైపు, పార్లమెంట్ వెలుపల రాహుల్ గాంధీ, కేంద్ర రైల్వే సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు మధ్య మాటల యుద్ధం నడిచింది. పార్లమెంట్‌లోని మకర్ ద్వార్ వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ ఎంపీల పక్క నుంచి వెళ్తున్న రవ్‌నీత్ సింగ్ బిట్టును రాహుల్ గాంధీ 'ద్రోహి' అని సంబోధించారు. 2024లో రవ్‌నీత్ బిట్టు కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరడంతో రాహుల్ ఆయన్ను ద్రోహిగా అభివర్ణించారు. 'ఇదిగో ఒక ద్రోహి పక్కన నడుస్తున్నాడు. ఆయన ముఖం చూడండి.' అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే బిట్టుతో కరచాలనం చేయడానికి ముందుకొచ్చారు. 'మీరు చింతించకండి. కాంగ్రెస్‌లోకి తిరిగివస్తారు' అని బిట్టుతో రాహుల్ అన్నారు. అయితే రాహుల్ కరచాలనం చేయడానికి ముందుకు రాగా కేంద్ర మంత్రి రవ్‌నీత్ నిరాకరించారు. ఈ క్రమంలో రాహుల్‌పై విరుచుకుపడ్డారు. దేశానికి శత్రువుగా రాహుల్‌ను అభివర్ణించారు. నిరసనలు తెలుపుతున్న ఎంపీలు యుద్ధంలో గెలిచినట్లుగా కూర్చున్నారని ఎద్దేవా చేశారు.

### మొదటి పేజీ తరువాయి

# బంగాల్ ను టార్గెట్ చేస్తున్నారు, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

### బంగాల్‌నే టార్గెట్ చేశారు!

"బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారు. అసోం రాష్ట్రంలో ఎస్ఐఆర్ కోసం ఏ నిబంధనలు పాటించారు? అక్కడ పాటించిన ప్రమాణాలను ఇక్కడెందుకు పాటించడం లేదు? మాకు ఎక్కడా న్యాయం జరగడం లేదు. ఇప్పటికే ఎన్నికల సంఘానికి నేను ఆరు లేఖలు రాశాను. అయినా స్పందన లేదు" అని ఆమె ధర్మాసనానికి వివరించారు. విచారణ ముగిసే సమయంలో, తన వాదనలు వినిపించే అవకాశం ఇచ్చినందుకు ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలిపారు.

### 1.36 కోట్ల మందికి నోటీసులు

మమత తరపున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ కోర్టుకు గణాంకాలను సమర్పించారు. "రాష్ట్రంలో 'లాజికల్ డిస్క్రిపెన్సీ' లేదా సాంకేతిక లోపాల పేరుతో ఏకంగా 1.36 కోట్ల మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చారు. తల్లిదండ్రుల పేర్లలో చిన్న చిన్న తేడాలు ఉన్నాయని, వయసు వ్యత్యాసం తక్కువగా ఉందనే సాకుతో ఓట్లు తొలగిస్తున్నారు. ఫిబ్రవరి 14తో ఈ ప్రక్రియ ముగుస్తుంది. తప్పులు సరిదిద్దుకోవడానికి ప్రజలకు సమయం లేదు. ఇది కోట్లాది మంది ఓటు హక్కును హరించే ప్రమాదం ఉంది" అని దివాన్ వాదించారు.

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై స్పందించింది. "ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. అర్హులైన, నిజమైన ఓటర్ల పేర్లు జాబితాలో కచ్చితంగా ఉండాలి. ఏ ఒక్క అమాయక పౌరుడి పేరు జాబితా నుంచి తొలగించకూడదు. బంగాలీ మాండలికం వల్ల ఓటర్ల స్పెల్లింగ్‌లో తేడాలు రావడం సహజం. దాన్ని సాకుగా చూపి ఓట్లు తొలగించకూడదు" అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈసీ తీరుపై మమత మరిన్ని ఆరోపణలు చేశారు. "బతికున్న మనుషులను ఈసీ అధికారులు చనిపోయినట్లుగా రికార్డుల్లో చూపిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ కోసం ఆధార్ కార్డును అనుమతించడం లేదు. ఇతర పత్రాలు అడుగుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు" అని ఆమె ధర్మాసనానికి తెలిపారు.

### ఈసీ ఎదురుదాడి

ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదనలు వినిపిస్తూ, "ఎస్ఐఆర్ పర్యవేక్షణ కోసం మమతా బెనర్జీ ప్రభుత్వం తగినంత మంది అధికారులను ఇవ్వడం లేదు. ఎస్‌డీఎం స్థాయి అధికారులను కేవలం 80 మందినే ఇచ్చారు. ఎక్కువగా అంగన్‌వాడీ కార్యకర్తలను, కింది స్థాయి సిబ్బందిని కేటాయించారు" అన్నారు. దీనిని మమత ఖండించారు. ఈసీ అడిగినవన్నీ సమకూర్చామని బదులిచ్చారు. గతంలోనూ మమత బెనర్జీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు రాసిన లేఖలో తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇప్పుడు జరుగుతున్న ప్రక్రియ ప్రణాళికా రహితంగా ఉందని, దీనివల్ల భారీగా ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# శివగంగ ఆలయ చైర్మన్ అల్లె కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,47వ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండలం చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడి కూడా రాకేష్ ముదిరాజ్. మహేశ్వరం వ్యాపార సముదాయాల సంఘం అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం. మహేశ్వరం హెల్త్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ పాండురంగయ్య. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ కనిగట్ల శ్రీశైలం. మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం ఉపకోశాధికారి కడమోని బాలయ్య. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య యాదవ్. గట్టుపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కృష్ణా నాయక్, తదితరులు పాల్గొన్నారు,

# వార్డు అభివృద్ధి కోసమే పోటీ చేస్తున్న

మీ ఇంటి అమ్మాయిగా నడుచుకుంటా

మీ అమూల్యమైన ఓటు హెయిర్ కండిషనర్ గుర్తుకు వేసి ఆశీర్వదించండి

28వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి నీరోజీ శ్రావణి కవిరాజ్ కుమార్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 28వ వార్డు అభివృద్ధి కోసమే కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఇండిపెండెంట్ అభ్యర్థి నీరోజీ శ్రావణి కవి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం 28వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి నీరోజీ శ్రావణి కవిరాజ్ కుమార్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, మీ ఇంటి అమ్మాయిగా నడుచుకుంటానని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు హెయిర్ కండీషనర్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. ఆశతో కాకుండా ఆశయంతో మన వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కౌన్సిలర్ గా ఆశీర్వదిస్తే 28వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. మీ సేవకురాలుగా మీ ఇంటి అమ్మాయిగా మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. మీ అమూల్యమైన ఓటు హెయిర్ కండీషనర్ గుర్తుకు వేసి గెలిపించాలని తెలిపారు.

# 5వ వార్డులో దూసుకుపోతున్న కారు

కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాను

5వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పలుగుట్ట సత్యవేణి రవి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని 5వ వార్డులో ప్రచారంలో కారు దూసుకుపోతుంది. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కౌన్సిలర్ అభ్యర్థి పలుగుట్ట సత్యవేణి రవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ, ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటానని, మీ సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ పనులు చేపడతానని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. మీ ఇంటి బిడ్డగా మలుచుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, పలుగుట్ట నర్సింలు, నరసింహారెడ్డి, సి బందయ్య ,ఎండి నజీర్, ఇస్మాయిల్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ మున్సిపల్ లో ఏకచక్రాధి పత్యం

పోచారం వర్గానిదే పై చేయి

ఏనుగు వర్గానికి మొండిచేయి

**అక్షర విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారింది. తెలంగాణ రాష్ట్ర తొలి వ్యవసాయ శాఖ మంత్రి, మాజీ శాసనసభ స్పీకర్, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆట మొదలు పెట్టారు. మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో 137 సర్పంచ్ స్థానాలకు గాను పోచారం వర్గం 111 స్థానాలలో గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బాన్సువాడ మున్సిపాలిటీలో అంతా పోచారం వర్గీయులకే బి ఫామ్ లను అందజేసింది. బాన్సువాడ మున్సిపాలిటీలో 19 కౌన్సిలర్ స్థానాలను పోచారం వర్గీయులే బీఫామ్ అందుకున్నారు. దీంతో కాంగ్రెస్ అధిష్టానం ఏనుగు రవీందర్ రెడ్డి వర్గానికి మొండిచేయి చూపింది. ఇప్పటికైనా బాన్సువాడకు బతికేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి మూట, ముల్లె సదురుకొని తన నియోజకవర్గమైన ఎల్లారెడ్డి వెళ్లిపోవాల్సిందేనని అధిష్టానం చెప్పకనే చెప్పినట్లుగా ఉంది. ఇక అయనను చూసుకొని జబ్బలు చరుచుకొని, దూకిన వారి పరిస్థితి ఏమిటో చూడాలి మరి. ఈ విషయం తెలిసిన వెంటనే ఎంతైనా పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజ్ లోకల్, ఏనుగు రవీందర్ రెడ్డి నాన్ లోకల్ అని బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

# కల్యాణ మండపానికి భూమి పూజ...





**అక్షర విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి ;** వనపర్తి జిల్లా గోపాలపేట మండల పరిధిలోని పాలికేపహాడ్ గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ పాటిగడ్డ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు కల్యాణ మండపానికి గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య సమక్షంలో డీలర్ రామస్వామి కుటుంబ సమేతంగా భూమి చేశారు.పాటిగడ్డ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ఆంజనేయ స్వామి సేవ భక్తుడు డీలర్ రామస్వామి సొంత ఖర్చులతో స్టీల్ అలాగే రేకుతో కల్యాణ మండపం నిర్మించుటకు ఈ రోజు గ్రామ సర్పంచ్ అలాగే ఉప సర్పంచ్ సమక్షంలో భూమి పూజ చేయడం జరిగింది. కార్యక్రమంలో : పాటిగడ్డ ఆంజనేయ స్వామి అర్చకులు లవకుమారచార్యులు. సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ ఉప సర్పంచ్ జంపన్న వార్డ్ మెంబర్ మంజూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కర్ణాకర్ చరణ్ మహేష్ గ్రామ పెద్దలు. బలరామ్. సురేందర్ బాబు యువత నరేందర్ పర్వతాలు పాల్గొన్నారు.

# దేశ రక్షకుని భూమికి రక్షణలేదు, సామాన్యుని భూమికి రక్షణ ఎక్కడిది







బి ఎస్ ఎఫ్ జవాన్ కుటుంబము

పై దాడి చేసిన ఫారెస్ట్ భూమి అధికారులు..

న్యాయము కోసం పోలీస్ స్టేషన్లో పిర్యాదు..

రైతు కుటుంబం పై ఫారెస్ట్

బీట్ ఆఫీసర్ ఎండి అయాజ్ దాడి....

**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్: కొమరం** భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం తక్కల్లపల్లి గ్రామానికి చెందిన సప్ప లక్ష్మి, ఆమె కుమారుడు రాజశేఖర్ బిఎస్ఎఫ్ జవాన్ మాట్లాడుతూ30 ఏళ్ల క్రితం ప్రభుత్వం పేదలకు చేసిన భూ పంపిణీలో భాగంగా తమకు సర్వే నంబర్ 66/38 66/53 మూడు ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. అప్పటి నుండి ఆ భూమిని సాగు యోగ్యంగా మార్చుకుని, పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామని, పట్టా భూమి అయినప్పటికీ, అటవీ అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ తమను అడ్డుకుంటున్నారని, చుట్టుపక్కల భూములను సాగు చేసుకోనిస్తూ కేవలం తమ భూమి విషయంలోనే అధికారులు దౌర్జన్యం చూపిస్తున్నారని ఆయన అన్నారు.వ్యవసాయ భూమిని సాగు చేస్తుండగా సప్ప లక్ష్మీపై దాడికి పాల్పడ్డ బీట్ ఎండీ ఆయాజ్ మా తల్లిని ఎందుకు కొట్టావు అని రాజశేఖర్ అడిగినందుకు బీట్ ఆఫీసర్ ఆర్మీ జవాన్ యొక్క కాలర్ని పట్టుకొని బురదలో తోసేసాడు అని ఆర్మీ జవాన్ సప్ప రాజశేఖర్ తెలియజేశారు.ఆర్మీ జవాన్ , బీట్ ఆఫీసర్ ఆయాజ్ ఇరువురు తోపులాట చేసుకున్నారని స్థానికులు తెలిపారు. ఆర్మీ జవాన్ మాట్లాడుతూ నేను దేశ బార్డర్లో ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని దేశ ప్రజల రక్షణ లో ఉన్న నేను మా అమ్మని కాపాడలేక పోయానని కన్నీరుమున్నిరైయ్యారు,మాకు పట్టా పాస్ బుక్ ఉంది, సర్వహక్కులు కల్గి ఉన్నామని అన్నారు.ఇట్టి విషయం పై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసానని మాకు న్యాయంచెసి అదుకోవాలని లేని యెడల మరణమే శరణ్యమని అన్నారు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి మాకు సప్ప లక్ష్మి, శంకర్, రాజశేఖర్ కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకొన్నారు.గ్రామస్తులను వివరణ కోరగా ఉప సర్పంచ్ పుప్పాల శంకర్, రైతు రమేష్ మాట్లాడుతూ గత 30సంవత్సరాలనుండి రైతు సప్ప లక్ష్మి, శంకర్ వ్యవసాయ భూమిని సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని వారికి పట్టాఉందని తెలిపారు. రెబ్బన మండల ఎఫ్ ఆర్ ఓ బానేష్ బిట్ ఆఫీస్ ర్ ను పంపి కొట్టడం జరిగింది అని భూమి దగ్గరలో చేసినటువంటి స్థానికులు తెలిపారు.

# వికారాబాద్ మున్సిపల్ లో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం

అభివృద్ధి చేయని కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్

ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలి

కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే అర్హత లేదు

వికారాబాద్ మునిసిపల్ అభివృద్ధి

చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలి

మాజీ స్పీకర్ మధుసూదన చారి, మాజీ

ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మునిసిపల్ లో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమని మాజీ స్పీకర్ మధుసూదన చారి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బీసీ కమిషనర్ మాజీ మెంబర్ శుభప్రద పటేల్, నాగేందర్ గౌడ్ లతో కలిసి వికారాబాద్ మునిసిపల్ ఇంచార్జ్ మధుసూదన చారి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు సంవత్సరాల కాలంలో వికారాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత లేదని అన్నారు. వికారాబాద్ మునిసిపల్ అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బిసి వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. వికారాబాద్ జిల్లాను కొట్లాడి తెచ్చుకున్నామని అలాంటి జిల్లాను తీసివేసే పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కరెంటు కొరత ఉండేది కాదని ప్రస్తుతం కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో చెప్పలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రైతును రాజుగా చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కిందని కొనియాడారు. అన్ని పదవులు స్పీకర్ కుటుంబంలో ఉండాలని దుర్బుద్ధితో ఆయన కుమారైను మునిసిపల్ చైర్మన్గా నిలబెడుతున్నాడని అన్నారు. కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్ తీసుకునే పరిస్థితిలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్, ముదిరాజ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సుభాన్ రెడ్డి, ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, కోటిపల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కైట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

4వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

4వ వార్డు ఎంఐఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సయ్యద్ సహబీర్ హుస్సేన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 4వ వార్డ్ ప్రజలు కైట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఎంఐఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సయ్యద్ సహబీర్ హుస్సేన్ అన్నారు. బుధవారం 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సయ్యద్ సహబీర్ హుస్సేన్ ఎంఐఎం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 4వ వార్డులో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, కనీస వసతులను కల్పిస్తానని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. మీ ఇంటి వ్యక్తిగా మలుచుకుంటానని కైట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు.

# ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాక్ చేపట్టిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**అక్షర విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గులాం సందాని తరపున బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రచారంలో పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా 8వ వార్డులో ఉదయం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మెల్యే వార్డులోని ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడడమే గాక,సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, గులాం సందానికి మద్దతు ఇవ్వాలని కోరారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేకూరుస్తున్నాయని తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి,



రోడ్లు,తాగునీరు,డ్రైనేజీ వంటి పనుల వల్ల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం మరింత పెరిగిందని అన్నారు ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, మాట కాదు పని చేసి చూపే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అందుకే 8వ వార్డు ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నిలబడి, గులాం సందాని గెలుపు కోసం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మరింత బలపరిచారు.

# హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

స్పీకర్ సహకారంతో 5వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బక్క అర్చన యాదగిరి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బక్క అర్చన యాదగిరి అన్నారు. బుధవారం 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్పీకర్ సహకారంతో వార్డుకు అధిక నిధులు తీసుకువచ్చి ఐదవ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. ఐదవ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ, పనులు పూర్తి చేస్తానని తెలిపారు. మీ కుటుంబంలో ఒకరిగా మలుచుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి, మాజీ కౌన్సిలర్ మధుకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హుస్నాబాద్ అభివృద్ధిని చూసి ఓటు వేయండి..

మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్





**అక్షర విజేత, హుస్నాబాద్ ప్రతినిధి:** కారు గుర్తుకు ఓటు వేసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి కెసిఆర్ పాలన రావాలంటే కారు గుర్తుకు ఓటు వేయండి. హుస్నాబాద్ లో ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ హుస్నాబాద్ పట్టణ అభివృద్ధి టిఆర్ఎస్ పార్టీ హయాంలోనే జరిగిందని, ఇక్కడ జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ లోని 1, 11, 12, 13 వార్డులలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హుస్నాబాద్ పట్టణంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. శంకుస్థాపనలు తప్ప ఏ ఒక్క పని కూడా పూర్తి కాలేదన్నారు. టిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందని, పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేయించిన ఘనత మాదేనని ఓటర్లకు చెప్పారు. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్న కేసీఆర్ సార్ మళ్లీ రావాలంటే బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు కావస్తున్న ఇప్పటివరకు పింఛన్లు పెంచలేదన్నారు. వికలాంగులు, వృద్ధుల పింఛన్లు ఎట్లున్నవి అట్లనే ఉన్నాయని అన్నారు. రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులు, వృద్ధులు వికలాంగులు, మహిళల సమస్యలు తీరాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల బరిలో 12,993 మంది అభ్యర్థులు




**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల బరిలో 12,993 మంది అభ్యర్థులు. మునిసిపల్ ఎన్నికల బరిలో 12,993 మంది అభ్యర్థులు నిలిచినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. రాష్ట్రంలోని 7 కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీల పరిధిలో 2,996 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ప్రతి వార్డుకు సగటున నలుగురు అభ్యర్థుల చొప్పున పోటీ పడుతున్నారు. ఈ నెల 9తో ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఈ నెల 11న పోలింగ్ జరుగనుంది. 13న ఫలితాలు వెల్లడిస్తారు.

# ఎంబీయూ యూనివర్సిటీ యాజమాన్యం పై వెంటనే చర్యలు తీసుకోవాలి

యూనివర్సిటీ దోపిడీ పై పోరాటం చేస్తున్న
ఎస్ఎఫ్ఐ నాయకులను
కిడ్నాప్ చేయడం సరైంది కాదు.
కిడ్నాప్ చేసిన విద్యార్థులకు బేషరతుగా
ఎంబీయూ యాజమాన్యం క్షమాపణ చెప్పాలి.
ఎస్ఎఫ్ఐ మండల నాయకులు
ముదిగొండ ప్రశాంత్ డిమాండ్.




**అక్షర విజేత, ములకలపల్లి :** ములకలపల్లి: ఎంబీయూ యూనివర్సిటీ యాజమాన్యం సినీ నటులు మోహన్ బాబు, మంచు విష్ణు ల పై వెంటనే చర్యలు తీసుకోని యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రము లోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తెలియజేసి ఎంబీయూ యూనివర్సిటీ దోపిడీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. దోపిడి అక్రమాలపై ప్రశ్నించే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులను గుండాలతో కిడ్నాప్ చేయడం సరైనది కాదని అన్నారు.యూనివర్సిటీ విద్యార్థుల నుండి అక్రమంగా వసూలు చేసిన 27 కోట్ల రూపాయలను వెంటనే విద్యార్థులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నుండి గుర్తించిన వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సినీ నటుడు మోహన్ బాబు బహిరంగంగా విద్యార్థి సంఘాల నాయకులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరంతరం విద్యార్థి సమస్యలపై ప్రశ్నించే విద్యార్థి నాయకుల జోలికి వస్తే ఎట్టి పరిస్థితులలో సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగచైతన్య, రామ్ చరణ్,నందు, చందు, సింధూ,ప్రియ, లావణ్య, మౌనిక,రాము, కార్తీక్,బిందు, మాధవి, కృష్ణ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వ్యభిచారి కాంగ్రెస్



గాంధీభవన్ లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేల సంసారం
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** జిల్లా కాంగ్రెస్ ఆఫీసుల్లో మీటింగులు వాళ్లే బి.ఫాంలు పంచుతున్నారు. స్పీకర్ అయినా మీ కళ్లకు కన్పించడం లేదా, స్పీకర్ పదవికి మచ్చ తేవడం న్యాయమేనా? ప్రజలారా ఓట్ల కోసం వచ్చే ఫిరాయింపు ఎమ్మెల్యేలను నిలదీయండి వాళ్లు ఏ పార్టీలో ఉన్నారు ఎందుకు ఓటేయాలని అడగండి. మాకు భయపడి కేటీఆర్ సిరిసిల్లలోనే అడ్డాపెట్టి ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నారట కేటీఆర్ నా జోలికొస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా.. నీ అరాచకాలు, నువ్వు చేసిన నీచ పనులన్నీ బయటపెడతా. కేంద్రం నిధులిస్తే ఆ నిధులను మింగి సిరిసిల్లను వరదల్లో ముంచుతున్నరు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్లకు నయాపైసా ఇయ్యలే కాంగ్రెస్ వద్ద నయాపైసా లేదు వాళ్లకు ఎందుకు ఓటేయాలి అందుకే 6 గ్యారంటీలను అమలు చేయలేకపోతున్నారు. మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత హామీలతో మీ ముందుకొస్తున్నారు కాంగ్రెస్ దొంగ హామీలను నమ్మి మోసపోతే 5 ఏళ్ల అరిగోస తప్పదు.. సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్. భారీ ఎత్తున తరలివచ్చిన జనం కార్యకర్తల జోష్ తో సిరిసిల్లలో ఎన్నికల సందడి. ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యభిచారం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఆయా ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినట్లు ఆధారాల్లేవంటూ శాసనసభ స్పీకర్ తీర్పు ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. స్పీకర్ సార్ మీరు నిజాయితీ పరులు. మీపై కాంగ్రెస్ ఒత్తిడి తెస్తోంది. ఎందుకంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలు గాంధీభవన్ లోనే సంసారం చేస్తున్నరు. జిల్లా కాంగ్రెస్ ఆఫీసుల్లో మీటింగ్ లు పెడతారు. వాళ్ల చేతికే బి.ఫాంలు ఇస్తరు. కళ్ల ముందే ఇవన్నీ కన్పిస్తున్నా పార్టీ మారినట్లు ఆధారాల్లేవని కేసు కొట్టివేయడం దారుణం."అని విమర్శించారు. ఇలాంటి తీర్పులతో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోందన్నారు. రాజ్యాంగబద్దమైన స్పీకర్ పదవిపై మచ్చ పడి చరిత్ర హీనులు కావొద్దని కోరారు. ఈ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలున్న నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి "మీ నియోజకవర్గంలో ఓట్ల కోసం వస్తున్న మీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో అడగండి. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటేయాలి ఏ అభ్యర్థిని గెలిపించాలని నిలదీయండి. ఒక పార్టీ నుండి గెలిచి ఇంకో పార్టీ కండువా కప్పుకుని గెలుపు కోసం ఎందుకు పనిచేస్తున్నారో అడుగడుగునా నిలదీయండి అని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల కు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పతోపాటు పార్టీ జిల్లా నేతలు, బీజేపీ పక్షాన పోటీ చేస్తున్న అభ్యర్థులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి తరలి వచ్చిన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ కుమార్ ఏమన్నారంటే: మాకు భయపడి కేసీఆర్ కొడుకు సిరిసిల్లలోనే అడ్డాపెట్టి ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నడట. ఆ డబ్బులు మనవే. తీసుకోండి. ఓట్లు మాత్రం పువ్వు గుర్తుకు వేసి బీజేపీకి మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని అప్పగించండి. మొన్నటిదాకా సిరిసిల్ల మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ కు అప్పగిస్తే... ఏం జరిగింది వానొస్తే గల్లీలన్నీ మునిగిపోతున్నయ్. ఆఖరికి జిల్లా కలెక్టరేట్ కూడా మునిగిపాయే. పడవల్లో, ట్రాక్టర్లలో పోవాల్సిన దుస్థితి. మురికి నీటి శుద్ధి ప్లాంట్ పేరిట పద్మనగర్లో ఎస్ టి పి ప్లాంట్ నిర్మిస్తే ఏమైంది? మురికి కాలువ నీళ్లన్నీ ఊళ్లకు వస్తున్నయ్. తలకాయ ఉన్నోడు ఎవడైనా అట్ల చేస్తరా వస్త్ర పరిశ్రమ మొత్తం సిరిసిల్లలో ఉంటే..నూలు యారన్, డిపోను వేములవాడలో పెడతారా ఎవరైనా డిపో ఈడ పెడితే వాళ్ల కమీషన్లన్నీ తెలుస్తదని ఆడ పెట్టిండ్రు. ప్రతి కిలో పై కాంగ్రెస్ నేతలు కమిషన్లు దొబ్బుతున్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సిరిసిల్లలో ఒక్కటంటే అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదు. సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు లాంటి మౌలిక వసతులు కల్పనలో కాంగ్రెస్ విఫలమైంది. సుందరీ కరణ పేరిట సిరిసిల్ల కొత్త చెరువును కూడిక చేయకుండా, మధ్యలో ఐలాండ్ నిర్మించి దాని నీటిలో సామర్థ్యాన్ని గత బీఆర్ ఎస్ ప్రభుత్వం తగిఁచింది. కొత్తచెరువు నీళ్లు కొద్దిపాటి వర్షానికి ఊర్లోకి వస్తున్నాయి. ఇదంతా బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకమే. ఇక టెక్స్టైల్ పార్క్ పరిస్థితి దారుణంగా ఉంది. పరిశ్రమలు మూతపడ్డాయి. 220 యూనిట్లు నడవాల్సి ఉంటే ఇప్పుడు, పది షెడ్లలో పని ఉంది. 200 షెడ్లు మూతపడ్డాయి. నేత కార్మికులకు ఉపాధి కల్పించడంలో రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయి. సిరిసిల్ల పట్టణంలో రఘుడు, చందంపేట, ముష్టి పెల్లి, చిన్న బోనాల, పెద్ద బోనాల, పెద్దూరు, సర్దాపూర్ వంటి ఏడు శివారు గ్రామాలను బలవంతంగా సిరిసిల్లలో కలిపి, అక్కడి ప్రజలకు ఉపాధి హామీ లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది. ఈ ఏడు గ్రామాలను సిరిసిల్ల మున్సిపాలిటీలో విలీనం నుంచి తప్పించి మళ్లీ గ్రామ పంచాయతీలుగా చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చిన విస్మరించారు. పదేళ్లలో విలీన గ్రామాల్లో మురికినీటి సమస్య రోడ్ల సమస్య ఎప్పటిలాగే ఉంది. పైపెచ్చు ఇంటి పన్నులు ఇతర ట్యాక్స్ లు పెంచారు. జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పాత బస్టాండ్లో పార్కింగ్ స్థలం లేదు. సిరిసిల్లలో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. మున్సిపల్ లో కౌన్సిలర్ల అవినీతి కాంట్రాక్టర్ల అక్రమాలతో గత పాలన అవినీతిమ ఏమైంది. మరి బీజేపీ ఏం చేసిందని ఓటేయాలని మాట్లాడుతున్న వాళ్లకు నేను చెప్పే సమాధానమొక్కటే.. ఇప్పటి వరకు 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా ప్రతి ఒక్కరికి దాదాపు 29 కోట్లు ఇచ్చినం. అమ్రుత్ పథకం ద్వారా రూ.50 కోట్లు ఇచ్చినం. మేం ఇంత పెద్ద ఎత్తున పైసలిస్తే... సక్రమంగా వినియోగించకుండా డబ్బులన్నీ వృధా చేస్తున్నరు. కమీషన్లు సంపుకుంటున్నరు. పైప్ లైన్ పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయినయ్. ప్రధానమంత్రి స్వనిధి ద్వారా ఈ సిరిసిల్ల పట్టణంలోని 11 వేల 737 మందికి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు 21 కోట్ల 52 లక్షలు ఇచ్చినం. స్వచ్ఛ భారత్ ద్వారా ఈ మున్సిపాలిటీకి రూ.44 లక్షలు ఇచ్చినం. సిరిసిల్లకు వరదల లెక్క కేంద్రం నిధులు తీసుకొస్తే సిరిసిల్లను వరదల్లో ముంచుతున్నరు. ఇదిగో బుక్ లెట్..ఇంటింటికీ పంపిస్తున్నా చదువుకోండి. బీజేపీ రాష్ట్రంలో, ఈ మున్సిపాలిటీలో అధికారం లేకపోయినా కేంద్రం నుండి మోదీగారిని ఒప్పించి నిధులు తీసుకొచ్చిన. మేం అభివృద్ధి మాట్లాడుతున్నం. నా కోసం ఇక్కడి కార్యకర్తలు కష్టపడి పనిచేస్తున్నరు. మీ ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుగుతున్నరు. వాళ్ల కోసమే నేను వచ్చిన. పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్నా. మోదీ ప్రభుత్వం 2 లక్షల ఇండ్లకు పైసలిస్తే ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం సిరిసిల్లలో ఒక్కరికి ఇల్లు ఇయ్యలే. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇయ్యాలని చెబితే నాపై కేసు పెట్టి జైలుకు పంపారు. ఇదేందని అడిగిన బీజేపీ కార్యకర్తలను కొట్టి జైలుకు పంపిండ్రు. ఇగ కాంగ్రెస్ ను అడుగుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశారా మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా అసలు ఇవ్వడానికి కాంగ్రెస్ దగ్గర పైసలున్నయా నన్ను కోసినా నయాపైసా ప్రభుత్వం వద్ద లేదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పిండు. మరి యాడ నుండి తీసుకొచ్చి అభివృద్ధి చేస్తరు, నిధులు ఇచ్చేది కేంద్రం. ప్రజలారా ఫిరాయింపు ఎమ్మెల్యేలు మీ వద్దకొస్తే నిలదీయండి. మీరు ఏ పార్టీ తరపున వచ్చారు ఏ పార్టీని గెలిపించా ఏ పార్టీ అభ్యర్థికి ఓటేయాలి అనే నిలదీయండి. బీజేపీ మీ మాదిరిగా రాజకీయ వ్యభిచారం చేయదు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో పనిచేస్తోంది. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు మా వద్దకు రావాలంటే రాజీనామా చేయాల్సిందే. ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేశాకే బీజేపీలోకి తీసుకున్నామనే విషయాన్ని గుర్తుంచుకోండి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నీచ రాజకీయాలకు బుద్ధి చెప్పండి. వాళ్ల అవినీతి, అక్రమాలకు చెంపపెట్టుగా తీర్పు ఇవ్వండి. బీజేపీ అభ్యర్థుల దగ్గర పైసలెక్కపోవచ్చు. కానీ మీ కోసం కొట్లాడే దమ్ముంది. పైసలు రప్పించే తెగువ ఉంది మేం మీ ప్రగతి గురించి, మీ బాగోగుల గురించి ఆలోచిస్తున్నారు. వాళ్లు అవినీతి, కమీషన్ల కోసం ఆలోచిస్తున్నారు. అందుకే ఆలోచించి ఓటేయండి. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి సిరిసిల్ల మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించాలని కోరుతున్నా.

# "ముసలితనం "శాపంకాదు ఓ వరం.!

తెలంగాణ చేనేత ఐక్యవేదిక
స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ విధి విసిరే చివరి అస్త్రం ముసలితనం. వృద్ధాప్యపు బందిల దొడ్డిలో నువ్వు ఒంటరివి. వృద్ధోపనిషత్ లోని ప్రతీ పేజీ మసకే సాయం తక్కువ, సలహాలు ఎక్కువ. మనిషి ఏడో ఋతువే 'వృద్ధాప్యం. కాలధర్మంలో దేహధర్మమే 'వృద్ధాప్యం. మంచం మీద వెల్లకిలా పడుకొని ఆకాశం వైపు చూస్తూ ఉంటావు. గగనంలో నక్షత్రాలు ఒక్కొక్కటిగా మాయమైపోతూ ఉంటాయి.. ఈ లోకంలో పుట్టిన ప్రతీవారు 'వృద్ధోపనిషత్'లో భాగస్వామి కాకతప్పదు.. జీవితం భళు ్లన తెల్లవారుతుంది. మెల్లగా చీకటి పడుతుంది. వృద్ధుడికి వెన్నుపై కళ్ళుంటాయన్న ఓ నానుడి వుంది. అంటే వృద్ధాప్యంలో వెనుక చూపే తప్ప ముందు చూపు వుండదు. జీవితంలో మనం ఎన్నో సాధించి ఉండవచ్చు గాక. మన కీర్తి నాలుగు దిక్కులా ప్రసరించి ఉండొచ్చు గాక అయితే వృద్ధాప్యంలో దాన్నెవరూ గుర్తించరు. అసలు పట్టించుకోరు. ఓ సారి సీనియర్ సిటిజన్ బడిలోకి అడుగుపెడితే సమాజం మన గురించి పట్టించుకోదు. పాత వస్తువులా ఓ పక్కన పడేస్తుంది.. ఆరోజుల్లో నేను' అంటూ గత వైభవ చర్విత చర్వణం తప్ప భవిష్యత్ ఆలోచన వుండదు. కాళ్ళు, కీళ్ళు, ఒళ్ళు సడలి, కదల్లేక, మెదల్లేక, దేహాన్ని వదల్లేక, ఏమీ చేయలేక, వృద్ధులు పడే మనోవ్యధ అంతా ఇంతా కాదు.. వృద్ధాప్యం అనేసరికి అదేదో శాపంగా భావిస్తుంటారు జనం. నిజానికి వృద్ధాప్యం శాపమో పాపమో కాదు. అది ప్రకృతి పరమధర్మం.. వృద్ధాప్యం రాగానే బయటివాళ్ళు సరే కుటుంబ సభ్యులు కూడా చులకనగా చూస్తారు. నిన్న మొన్నటిదాకా తలొంచిన వానపాములు సైతం తలెగరేసి, నిలదీస్తాయి. లెక్కలు అడగటం మొదలెడతాయి. 'ఏమండీ నాన్నగారూ,అంటూ విధేయంగా వుండే భార్యాపిల్లలు కూడా ధిక్కరించడం మొదలు పెడతారు. వాళ్ళేదో పుడింగులన్నట్లు లేనిపోని సలహాలు, సూచనలు ఇస్తుంటారు. ఏంమాట్లాడినా, యేం చేసినా వాళ్ళకు నచ్చదు సరికదా 'చాదస్తం' అంటూ కరివేపాకులా తీసిపారేస్తారు. లోకువగా చూస్తారు. మధ్యతరగతి కుటుంబం అయితే, మనం సంపాదించిన డబ్బు ఆసుపత్రి ఖర్చుల కోసం ఖర్చు పెట్టాలా లేక చూసీ చూడనట్టు మరణం కోసం వేచి ఉండాలా అన్న ఆలోచనతో మన పక్కగదిలో మనవాళ్ళే చర్చిస్తూ ఉంటారు. అర్ధరాత్రి ఏ నొప్పితోనో నీకు మెలకువ వస్తుంది. పక్కగదిలోని వారికి నిద్ర భంగం చేయాలా వద్దా అన్న ఆలోచనతోనే తెల్లవారుతుంది. ఆరాత్రి నిద్ర కరువవుతుంది.

**చివరి మజిలీ:**

మనిషి జీవన ప్రయాణంలో చివరి మజిలీ వృద్ధాప్యం. మనం కాదనుకున్నా కూడా కోరి వస్తుంది వృద్ధాప్యం. మనిషి జీవితం ఋతువులతో ముడిపడి వుంటుంది. వసంత ఋతువుతో మొదలయ్యే కాలం శిశిరంతో ముగుస్తుంది.. వసంతకాలం మన పుట్టుక అనుకుంటే, శిశిరం వృద్ధాప్యం. వసంతంలో ప్రకృతి ఆకుపచ్చగా రంగు రంగుల పూలతో మురిపిస్తుంది. మనసు ఉల్లాసభరితమవుతుంది. ఇక శిశిరానికొచ్చేసరికి ఆకులు పండి, ఎండి, రాలి, చెట్లు మోడులవుతాయి. అలాగే వృద్ధాప్యంలో మనిషి దేహం కూడా ఒడలి, ఎండిన మోడవుతుంది. అయితే వృద్ధాప్య దశకు చేరుకున్నారంటే జీవితంలో వాళ్ళు ఎన్నెన్ని చూసివుంటారు. ఎంత అనుభవంగడించి వుంటారో ఒక్క సారి ఆలోచిస్తే తెలుస్తుంది. అందుకే వృద్ధుల్ని భారంగా కాకుండా గౌరవంగా చూడాలి. వారి అనుభవాన్ని యువతరం చూపుడు వేలుగా తీసుకొని ముందుకు నడవాలి.. అప్పుడు వాళ్ళ భవిష్యత్తు మహత్తరంగా వుంటుంది. కానీ దురదృష్టం ఏమంటే, వృద్ధుల్ని గౌరవించడం అటుంచి అసలు లెక్కేచేయరు. కొందరైతే ముసలాళ్ళను భరించలేక వృద్ధాశ్రమాల పాలు చేస్తారు. ఇవాళ మనం చేసిందే రేపు మన పిల్లలు కూడా చేస్తారన్న సోయి ఏమాత్రం వుండదు.. ఏతావాతా వృద్ధాప్యం శాపంగా మారుతుంది. యవ్వనంలో హెల్త్ ఇన్సూరెన్స్ మానేసి ఆ డబ్బు పిల్లల కాలేజీ ఫీజు కట్టేస్తాం. మధ్య వయసులో సంపాదించింది ఖర్చుపెట్టి పిల్లల్ని విదేశాలకు పంపుతాం. నా కొడుకు అమెరికాలోనో, ఇంకేదో దేశంలో వున్నాడనో, కూతురు ఆస్ట్రేలియా లోనో ఇంకేదో దేశంలో ఉన్నదనో గర్వంగా చెప్తూ ఫాల్స్ ప్రిస్టేజి ఫీలవుతాం. అంతా బాగానే వుంటుంది. పిల్లలూ విదేశాల్లో సెటిలైపోయి బాగుంటారు. మన వృద్ధాప్యంలో మాత్రం వాళ్ళు కనీసం చూడటానికి కూడా రారు. అప్పుడప్పుడు సీజనల్ గా వచ్చే సెల్ ఫోన్ కాల్స్ తోనే సరి పెట్టుకోవాలి. తృప్తి పడాలి. కొడుకో, కూతురో, మనవడో గుర్తొచ్చి, వాళ్ళతో మాట్లాడాలని ఫోన్ చేస్తే 'సారీ బిజీ. అంటూ సమాధాన మొస్తుంది. పుట్టిన కొత్తలో పక్క మీద శిశువు నెలల తరబడి కదలకుండా ఎలా ఉంటుందో, వృద్ధాప్యంలో తిరిగి అదే పరిస్థితి సంభవిస్తుంది. అయితే ఒకటే చిన్నప్పుడు ఆలనాపాలనా చూసుకోవటానికి కన్నతల్లి ఉంటుంది. వృద్ధాప్యంలో ఎవరూ వుండరు.. అదృష్టం బాగుంటే అప్పుడప్పుడూ వచ్చి పలకరించే కూతురు తప్పదన్నట్టు సేవలు చేసే కోడలూ వుండొచ్చు. అనాథాశ్రమంలో అయితే వాళ్ళు కూడా ఉండరు. అయితే ఇది అందరికీ జరుగుతుందని కాదు. కొందరుంటారు అదృష్టవంతులు తల్లిదండ్రుల్ని ప్రేమించే పిల్లలూ వుంటారు. అలాంటివాళ్ళు తల్లిదండ్రులు వృద్ధులైనా నెత్తిన పెట్టుకొని ఎంతో ప్రేమతో చూసుకుంటారు. బతుకంతా బుద్ధిబలం మీద ఆధారపడ్డ వారికి ముసలితనం కన్నా పెద్ద శిక్ష వుండదేమో? బాగా బతికిన మహామహులే ముసలితనం రాగానే దిగజారి హీనమై పోవడం చూస్తూనే ఉంటాం. ఇలాంటి అవస్థను తలుచుకుంటేనే భయమేస్తుంది. భగవాన్ ఇలాంటి దురవస్థ ఎవరికీ రాకూడదు. ఇందులో నుంచి అందర్నీ తప్పించు తండ్రీ... వృద్ధాప్యం శాపం కాదు. ఓ వరం. ఏకాంతంలో సంగీతాన్ని వింటూ కాలక్షేపం చెయ్యొచ్చు. ఓపిక, సదుపాయముంటే పెరటి మొక్కల్ని పరిరక్షిస్తూ కాలం గడపొచ్చు. చిన్న పిల్లలుంటే కొద్దిసేపు వారికి ఇంటరెస్టు ఉన్న టాపిక్స్ కబుర్లు చెప్పుకోవచ్చు, ఆడుకోవచ్చు. ఏం చేసినా అఫెక్షన్ బ్యాంక్ లో ఆప్యాయతని క్రెడిట్ చేసుకుంటూ వెళ్ళాలి. ఎప్పుడైతే మనం మానసికంగా ఇలా ప్రిపేర్ అవుతామో..మన వృద్ధాప్యాన్ని ఓ పది సంవత్సరాల పాటు వాయిదా వెయ్యొచ్చు. కావున ఇప్పటికే సీనియర్ సిటిజన్స్ అయినవారు, భవిష్యత్తులో సీనియర్ సిటిజన్స్ కాబోయేవారు జీవితం మనల్ని ఎలా నడిపిస్తే అలా నడవాలి. అందరూ ఆ దరికి చేరేవారే! కొంత ముందు, కొంత వెనుక. అంతే! ఒక్కొక్క వృద్ధుని అనుభవం ఒక్కో జీవితకాలం. వాళ్ల నుండి ఎంతో నేర్చుకోవచ్చు యువత. డబ్బులు పెట్టినా కొనలేని అనుభవాల సారాంశమే వృద్ధాప్యం. అందరూ బాగుండాలి అందులో మనము కూడా ఉండాలి.. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# ఆలయాలు, స్కూళ్లు, ఆస్పత్రుల సమీపంలో మాంసం విక్రయాలకు బ్రేక్?

రాష్ట్రానికి హైకోర్టు సూచన



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ఆలయాలు, విద్యా సంస్థలు, ఆస్పత్రుల నుంచి 100 మీటర్ల పరిధిలో మాంసం, నాన్‌వెజ్ ఆహార పదార్థాల విక్రయాన్ని నియంత్రించే విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. భక్తుల మనోభావాలు, ప్రశాంతత, పరిశుభ్రత, శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలను పరిగణనలోకి తీసుకొని స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని మున్సిపల్, హోంశాఖ ముఖ్య కార్యదర్శులను ఆదేశించింది. మాంసం విక్రయ కేంద్రాల ప్రారంభానికి సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి నిరభ్యంతర పత్రం ఎన్‌వోసీ, పొందే నిబంధనను విధానంలో చేర్చాలని హైకోర్టు సూచించింది. ఈ ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది.. హైదరాబాద్ రెడ్‌హిల్స్ ప్రాంతంలో తన మాంసం వ్యాపారాన్ని జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్, నాంపల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ మహారాష్ట్రకు చెందిన బిపిన్ రాందాస్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. వాదనలు విన్న అనంతరం ఈ అంశంపై సమగ్ర మార్గదర్శకాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ఆడబిడ్డ గంట కళావతిని గెలిపించండి

బిఆర్ఎస్ కార్నర్ సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, చల్లా ధర్మారెడ్డి పిలుపు



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల మున్సిపాలిటీ 12వ వార్డులో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) తరపున పోటీ చేస్తున్న ఆడబిడ్డ గంట కళావతికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం పరకాల పట్టణంలోని బొడ్రాయి ప్రాంతంలో నిర్వహించిన బిఆర్ఎస్ కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పరకాల మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ వాసుదేవరెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ... నిత్యం 12వ వార్డులో తిరుగుతూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తున్న గంట కళావతి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని ప్రశంసించారు. అటువంటి సేవాభావం కలిగిన ఆడబిడ్డను గెలిపిస్తే వార్డు మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.అన్ని వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి పార్టీని బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన పోయిల కనకయ్య (38) ఇటీవల మృతిచెందిన. విషయం తెలుసుకొని బుధవారం మర్కూక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ , మండల ఫోరం ప్రధాన కార్యదర్శి నారన్నగారి కవిత రాంమోహన్ రెడ్డి లు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 5000వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేబర్తి సర్పంచ్ ర్యాకం యాదగిరి, మాజీ సర్పంచ్ ఆశోక్, వార్డు సభ్యులు పోయిల లావణ్య ఆంజనేయులు బొమ్మని శ్యాంసుందర్ నాయకులు బబ్బూరి రాములు గౌడ్,జాలని బాలనర్సయ్య, మల్లేశం,నర్సింలు గౌడ్,విజయ్, చంద్రం, గుర్రాల అంజనేయులు, గ్రామస్థులు ,తదితరులున్నారు.

# శివనామ స్మరణతో హోరెత్తిన కామారెడ్డిగూడ

హనుమాన్ మందిర్ సమీపంలో శివ పూజ
శివ స్వాముల భక్తి గీతాల ప్రతిధ్వని
మహాశివవునికి రుద్రాభిషేకం,అభిషేకాలు







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోగల కామారెడ్డి గూడలో శివ స్వాములు శివ పూజా కైంకర్యాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు మహిళలు చిన్నారులు శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహా శివునికి భక్తులు శివ స్వాములు మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శివుని ఉపాసి0చు వారు ధన్యులు. కృత కృత్యులు. వారి జన్మ సఫలమగును. వారి కులము ఉద్ధరి0పబడును. సదాశివ, శివ అ0టూ శివనామమును జపి0చు వానిని చెదలు నిప్పును వలె, పాపములు స్పృశి0చజాలవు. ఓ శివా! నీకు నమస్కారము అని పలికే నోరు పాపములనన్నిటినీ పోగొట్టే పవిత్ర తీర్థము. ఎవనియ0దు అత్య0త శుభకరములగు శివనామము, విభూతి, రుద్రాక్షలు అనే మూడు ఉ0డునో, అట్టివాని దర్శన మాత్రముచేత త్రివేణీ స0గమములో స్నానము చేసిన ఫలము లభి0చును. వాని దర్శనము పాపములను పోగొట్టును. ఎవని లలాటముపై విభూతి లేదో, ఎవని శరీరమున0దు రుద్రాక్ష ధరి0పబడదో, ఎవని పలుకులు శివనామ భరితములు కావో అట్టి వానిని అధముని వలె త్యజి0చవలెను. శివనామము గ0గ వ0టిది. విభూతి యమున వ0టిది. రుద్రాక్ష సర్వపాపములను పోగొట్టే సరస్వతీ నది వ0టిది. శివ పూజలో కామారెడ్డి గూడ గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పిన్నలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసమానతలు లేని తెలంగాణ నిర్మాణం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**అక్షరవిజేత,పాపన్నపేట :** వివక్ష, అసమానతలకు తావు లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఫిబ్రవరి 4న తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా జరుపు కుంటున్నట్లు తెలిపారు. ఏడుపాయల హరిత హోటల్ లో బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు, సమానత్వం, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ మెంచు నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి...

కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి,కనీస వేతనాలు పెంచాలి...

ఈ నెల12న జరిగే దేశవ్యాప్తంగా జయప్రదం చేయండి....

సిఐటీయు జిల్లా నాయకులు నర్సింహారెడ్డి పిలుపు....

**అక్షర విజేత పటాన్చెరువు :** స్వాతంత్రానికి పూర్వమే కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను, చట్టాలను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు వ్యవస్థలను రద్దు చేయాలని,పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయాలని,రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఈ నెల 12న జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈరోజు ఈఎస్ఐ రామచంద్రాపురం హాస్పిటల్ లో సమ్మె నోటీసు ఇచ్చి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా నాయకులు నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ,కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మారుస్తూ పెట్టుబడిదారులకు అనుగుణంగా లేబర్ కోడ్స్ తేవడం జరిగిందని అన్నారు.లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని,పెట్టుబడిదారులు కార్మికులను మరింత దోపిడీ చేయడం జరుగుతుందని అన్నారు. కార్మిక చట్టాలు ఉన్న అమలు చేయని పెట్టుబడిదారులు ఇప్పుడు ఆ చట్టాలను తొలగించడం వల్ల మరింత దోపిడీ చేసే అవకాశం ఉందని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరగకపోవడంతో కార్మికులు,కష్టజీవులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.కార్మికులు తరతరాల నుండి దూపిడికి గురవుతూనే ఉన్నారని ఆవేదన చెందారు. కార్మికులను,కష్టజీవులను కాపాడాల్సిన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి కార్మిక చట్టాల్ని పునరుద్ధరణ చేయాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు సురేష్,లోకనాథ్, సంతోష,లక్ష్మి,సోనీ,భాగ్యమ్మ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, ములకలపల్లి :** ములకలపల్లి తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ వేడుకలను బుధవారం మండల పరిషత్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతి రావు పూలే చిత్రం పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆనంతరం సామాజిక న్యాయ వ్యవస్థ రాజ్యాంగం ముందుకు సాగాలని అధికారులంతా ప్రతిజ్ఞ చేశారు. దేశ ప్రజలకు సమాన హోదా సమాన అవకాశాలు అనే ప్రాధమిక అంశాన్ని స్మరించుకుంటూ, భారత దేశ అభివృద్ధి కొరకు కలిసికట్టుగా కృషి చేద్దాం అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.రామారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఈ.జి.యస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల పోటీలో ఉన్న సిపిఐ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

కంకి కొడవలి గుర్తుకు ఓటు వేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**అక్షర విజేత,చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల ప్రెస్ మీట్ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల బరిలో సిపిఐ పార్టీ నుండి 10వ వార్డు లో పోటీలో ఉన్న ఎండి మక్బూల్ ను 17వ వార్డులో పోటీలో ఉన్న సార్ల వెంకటేష్ లను కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు భారత కమ్యూనిస్టు పార్టీ పేదల పార్టీ అని బడుగు బలహీన వర్గాల పార్టీ అని పేదలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటి ఉండి సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటుందని చేవెళ్ల ప్రాంతంలో గత 30 సంవత్సరాలుగా ఎన్నో ప్రజా సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేసి ప్రజా సమస్యలు పరిష్కరించిందని ఇండ్లు లేని నిరుపేదల కోసం భూ పోరాటాలు నిర్వహించి చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ వెనకాల 200 ఇండ్ల స్థలాలు ఇప్పించి వారికి పట్టాలు ఇప్పించడం జరిగిందని అదేవిధంగా భగత్ సింగ్ నగర్ రామన్నగూడలో మొయినాబాద్ మండలంలోని తోలుకట్ట గేటు దగ్గర భూ పోరాటాలు నిర్వహించి ఎంతోమంది ఇండ్లు లేని నిరాశ్రయులకు ఇండ్ల స్థలాలు ఇండ్ల పట్టాలు ఇప్పించిన గొప్ప చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని ప్రస్తుతం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని 75వ సర్వే నెంబర్ లో నాలుగు ఎకరాల స్థలములో 700 వందల గుడిసెలు వేసి భూ పోరాటం నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో వారికి పట్టాలు వచ్చేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ వారికి అండగా ఉండి పోరాటం నిర్వహిస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి కె రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం ప్రబు లింగం ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు 10వ వార్డు అభ్యర్థివి ఎండి మక్బుల్ 17వ వార్డు అభ్యర్థి సార్లా వెంకటేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ పాపయ్య శివ తదితరులు పాల్గొన్నారు

## వి కె రామవరం రైతులకు

# రైతు పొలం బడి రైతు సదస్సు





**అక్షర విజేత, ములకలపల్లి :** వి.కె రామావరం రైతులకు కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి ఉదయ శంకర్ ఆధ్వర్యంలో బుధవారం పూసుగూడెం రైతు వేదిక నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయం లో సమగ్ర సస్య రక్షణ పద్ధతులైన లోతు దుక్కులు, ఎర పంటలు, లింగ కర్షక బుట్టల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శ్రీ బసవన్నప్ప ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విత్తన శుద్ధి గురించి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీ అరుణ్ బాబు మాట్లాడుతూ.. రైతులు తమ కోసం నిర్వహించబడే ఈ పొలంబడి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ఐపిఎమ్ పద్దతులు పాటించాలని అధిక పురుగు మందుల వినియోగం తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పూసుగూడెం సర్పంచ్ శ్రీ భుక్య ధర్మ , వి కె రామవరం సర్పంచ్ పూకే ఆది లక్ష్మీ, వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్, రమేష్, సుజాత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పిలిస్తే పలికే వ్యక్తిగా గ్రామస్తులకు అందుబాటులో ఉండి సేవ చేస్తా







కారు గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ గా ఆశీర్వదించండి.

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఒకటో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తాళ్ల చంద్రకళ.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం 1వ వార్డు కౌన్సిలర్ గా నన్ను గెలిపిస్తే "పిలిస్తే పలికే వ్యక్తిగా గ్రామస్తులకు అందుబాటులో ఉండి" గ్రామ అభివృద్ధి దిశగా పని చేస్తాను అని తాళ్ల చంద్రకళ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో కాలయాపన చేస్తూ గడిచిన 25 నెలలో చాలా హామీలు నెరవేర్చలేదని, ముఖ్యంగా మహిళలకు నెలకు 2500/- రూపాయల హామీ, వృద్ధులకు 4,000/- రూపాయల పెన్షన్, వికలాంగులకు 6,000/- పెన్షన్, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ఆడపిల్లల పెళ్లిలకు తులం బంగారం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థినిలకు స్కూటీ, విద్యార్థులకు విద్యా భరోసా కార్డు మొదలవు హామీల కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటలో విఫలమైందన్నారు. కాబట్టి రానున్న ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికలలో ఒకటో వార్డు కౌన్సిలర్ గా ఈ 11 వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు "కారు" గుర్తుపై వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

**నన్ను కౌన్సిలర్ గా గెలిపిస్తే గ్రామానికి చేసే పనులు.**

వార్డు సమస్యల్లో ప్రధానమైనటువంటి అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు ఇతర సమస్యలపై దృష్టి సారించి, 14 ఫైనాన్స్ 15 ఫైనన్స్ నిధులను వినియోగించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గతంలో టిఆర్ఎస్ పార్టీ నుండి యాదవ సంఘం నిర్మాణం చేశామని, ధోబి ఘాట్ కూడా పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

# దామరగిద్ద వార్డు అభివృద్ధికి కృషి

బేగరి అనిల్ కుమార్ 9వార్డు అభ్యర్థి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రగతి పథంలో పయనింపజేస్తానని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ తోమిదవ అభ్యర్థి బేగరి అనిల్ కుమార్ అన్నారు బుధవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా దమరగిద్దా లో ఇంటింటా తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంకు వెళ్లిన ఆయనకు ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. ముఖ్యంగా మహిళా ఓటర్లు బొట్టు పెట్టి ఆశీర్వదించారుఈసందర్బంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.మీరు ఆశీర్వదిస్తే తొమ్మిదవ వార్డును అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో మచ్చన్పల్లి రాంచెంద్రయ్య, బేగరి ప్రభాకర్, రామస్వామి, యు మల్లేష్, పి మల్లేష్, అంజయ్య, నరేష్ గ్రామ యువకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు



జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

రామచంద్రాపురం డివిజన్ లో రూ.40.70 కోట్ల

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు





**అక్షర విజేత పటాన్చెరువు హైదరాబాద్ ప్రతినిధి :** మహా నగర అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్ పరిధిలో రూ.40.70 కోట్ల అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవనికి స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో పలు ప్రారంభోత్సవాలకు, శంకుస్థాపనలకు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ హాజరయ్యారు. అందులో భాగంగా రామచంద్రాపురం శ్రీనివాస్ నగర్ కాలనీ పరిధిలో ఉన్న సోమేశ్వర ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్, రామచంద్రపురంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డివిజన్లో అభివృద్ధి కొరకు నూతన మంజూరు, శ్రీనివాస్ నగర్ లో గాంధీ బాలవిహార్ పార్క్, ఓల్డ్ రామచంద్రాపురంలో మీట్ మార్కెట్, రాయసముద్రం చెరువు సుందరీకరణ హెచ్ఎండిఏ, రాయసముద్రం చెరువులో మురికి నీరు మళ్లించాడనికి, రామచంద్రారెడ్డి నగర్ లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాకతీయ నగర్ కాలనీలో థీమ్ పార్క్ (హెచ్ఎండీఏ), కాకతీయ నగర్ కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తో కలిసి నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ మాట్లాడుతూ.. నగరం నలువైపులా విస్తరిస్తున్నశీదు వల్ల జనాభాకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేశామని తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం, పలు శంకుస్థాపనలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి

లహరి రఘు గెలిపించండిలి

ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి






**అక్షరవిజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలో 15వ వార్డులోని కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి లహరి రఘు గారితో కలిసి పర్యటించి ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదు ఆర్మూర్ పట్టణం బాగా అభివృద్ధిలో వెనుకబడిపోయింది మాజీ ఎమ్మెల్యే గాని, తాజా బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాటలతో నియోజకవర్గ ప్రజలను మభ్యపెడుతూ వస్తున్నారు.కానీ రేవంతన్న ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రకటించింది అన్ని గ్యారెంటీలను నెరవేర్చింది.మహిళలకు ఉచిత బస్సు పథకం,రేషన్ లో సన్న బియ్యం,ఉచిత విద్యుత్తు,ఇలా ఎన్నింటినో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చి అట్టడుగునా ఉన్న అణగారిన వర్గాల ప్రజలకు పథకాలను చేరువచేసింది ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ఘనవిజయం అందువల్ల చేతి గుర్తుకి ఓటెయ్యాలని 15 వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని అప్పుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ప్రజల సాక్షిగా ప్రకటించారు.వారితోపాటు పాల్గొన్న ఆర్మూర్ కాంగ్రెస్ శ్రేణులు,వార్డు కాంగ్రెస్ నేతలు,మహిళా కార్యకర్తలు,ప్రజలు భారీగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బలన్‌పూర్ గ్రామంలో రైతులకు ఎరువుల వినియోగంపై అవగాహన సదస్సు



**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని బలన్‌పూర్ గ్రామంలో రైతులకు ఎరువుల సరైన వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బోట్ల సతీష్ మాట్లాడుతూ, పంటలకు అవసరమైన మోతాదులోనే ఎరువులు వినియోగించాలని రైతులకు సూచించారు. అధికంగా ఎరువులు వాడటం వల్ల భూమి సారత తగ్గడమే కాకుండా పంట దిగుబడులు కూడా ఆశించిన స్థాయిలో రావని వివరించారు. ముఖ్యంగా యూరియా త్వరగా కరిగే ఎరువుగా పనిచేస్తుందని, ఫాస్ఫరస్ గట్టి పదార్థం కావడంతో దాని వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువులు వినియోగిస్తే ఖర్చులు తగ్గడంతో పాటు మంచి దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. మట్టి పరీక్షల ఆధారంగా పంటలకు అవసరమైన ఎరువులు మాత్రమే వాడాలని, వ్యవసాయ అధికారుల సలహాలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సామాజిక అంశాలపై కూడా ఆయన మాట్లాడారు. చిన్న పిల్లలను పనులకు తీసుకువెళ్లకుండా, వారికి చదువుకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. విద్య ద్వారానే భవిష్యత్ తరాలు అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ ఆఫీసర్ నిఖిత, పీ మేనేజర్ వంశీ, ఫ్రెండ్స్ పిల్ ఫెసిలిటేటర్ రాథోడ్ స్వప్న, సాయి తదితరులు పాల్గొని రైతులకు విలువైన సూచనలు చేశారు. ఎరువుల సరైన వినియోగం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సంరక్షణపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ అవగాహన సదస్సు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పాల్గొన్న రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలని కోరారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే నేల సారం, పర్యావరణ పరిరక్షణ

### గడ్డిపల్లి కేవీకేలో ఘనంగా రెండో రోజు 'కృషి సఖి' శిక్షణా



**అక్షర విజేత గరిడేపల్లి :** ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా అటు భూమి ఆరోగ్యాన్ని, ఇటు వాతావరణంలోని మిత్ర పురుగులను కాపాడుకోవచ్చని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీక్) శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం మరియు జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'కృషి సఖీల' కోసం నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా శిబిరం బుధవారం రెండో రోజుకు చేరుకుంది.

**పశువుల ఎరువులతోనే పుడమికి పునరుజ్జీవం**

మృత్తిక శాస్త్రవేత్త ఎ. కిరణ్ రైతులకు శిక్షణనిస్తూ, రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి పద్ధతులపై అవగాహన కల్పించారు. నేల సారాన్ని పెంచడంలో పశువుల ఎరువుల ప్రాముఖ్యతను వివరిస్తూ.. వర్మి కంపోస్ట్, వర్మీవాష్ తయారీ విధానాలను ప్రయోగాత్మకంగా చూపారు. అజోల్లాను అటు పశువులకు మేతగా, ఇటు పంటలకు ఎరువుగా ఎలా వాడాలో వివరించారు. అలాగే, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ పొందే విధానం మరియు మార్కెటింగ్ మెళకువలను కృషి సఖీలకు తెలియజేశారు.

**జీవ నియంత్రణతో పురుగుల వేట**

సస్యరక్షణ శాస్త్రవేత్త డి. ఆదర్శ్ పంటలను ఆశించే పురుగులు, తెగుళ్ల యాజమాన్యంపై రైతులకు దిశానిర్దేశం చేశారు.

నివారణోపాయాలు: పత్తి, మిర్చి, కంది వంటి పంటల్లో రసం పీల్చే పురుగుల కోసం పసుపు, నీలం, తెలుపు జిగురు అట్టలను అమర్చుకోవాలి.

వేప నూనె వాడకం: తొలిదశలో 1500 పిపిఎం వేప నూనె పిచికారీ చేయాలి.

ఎరలు: రెక్కల పురుగుల కోసం ఎకరానికి 4 లింగకర్షక బుట్టలు, పురుగుల నివారణకు సోలార్ దీపపు ఎరలను వాడాలని సూచించారు.

జీవ శిలీంద్ర నాశినులు: ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వాడటం ద్వారా తెగుళ్లను, బవేరియా బసియానా మరియు వర్టిసిలియం లకానీ ద్వారా పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపిడీ శ్రీమతి జి. నివేదిత, వ్యవసాయ అధికారులు కె. మల్లారెడ్డి, బి. భువనేశ్వరి, కేవీకే శాస్త్రవేత్తలు మరియు 30 మంది కృషి సఖీలు, రైతులు పాల్గొన్నారు. ఫోటో క్యాప్షన్: గడ్డిపల్లిలో కృషి సఖీలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త ఎ. కిరణ్.

# ముందస్తు అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు: సీపీఎం అగ్రహం



**అక్షర విజేత గరిడేపల్లి :** మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో, పోలీసులు ముందస్తు అరెస్టులకు దిగడంపై సీపీఎం నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బుధవారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, సుందరి వీరరాఘవయ్యలను పోలీసులు తెల్లవారుజామునే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**అరెస్టులపై నిరసన**

ముఖ్యమంత్రి పర్యటన ఉందన్న సాకుతో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం దుర్మార్గమని సీపీఎం శ్రేణులు మండిపడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. హక్కుల హరణ: ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలపడం పౌరుల ప్రాథమిక హక్కు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నిస్తారనే భయంతోనే ఇలాంటి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు. అప్రజాస్వామికం: ఎన్నికల వేళ ప్రతిపక్ష గొంతు నొక్కడం సరికాదు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు. డిమాండ్: అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే ఎటువంటి షరతులు లేకుండా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని పాలన సాగించాలని చూడటం మానుకోవాలని, ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు

# 20వ వార్డు కౌన్సిలర్ గా ఆశీర్వదించండి

### కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
### ఎంపీ సహకారంతో వార్డును
### అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా
### ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో
### ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తా
### 20వ వార్డు బిజెపి పార్టీ
### కౌన్సిలర్ అభ్యర్థి గొల్ల స్వాతి యాదవ్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి ఆశీర్వదించాలని బిజెపి పార్టీ 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గొల్ల స్వాతి యాదవ్ వార్డు ప్రజలను అభ్యర్థించారు. బుధవారం 20వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గొల్ల స్వాతి యాదవ్ ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 20వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకురాలిగా పనిచేస్తానని ఆమె అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేశానని అన్నారు. ఎంపీ సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు ప్రజలు బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కే పాండు రంగ్







**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా జల్కె పాండురంగ్‌ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో జల్కె పాండురంగ్ పేరు ప్రతిపాదించగా, హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. గత కాలంలో కాంగ్రెస్ పార్టీని మండల స్థాయిలో బలోపేతం చేయడంలో, ప్రజా సమస్యలపై పోరాటం చేయడంలో ఆయన పోషించిన కీలక పాత్రను గుర్తించి మరోసారి బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్ జల్కె పాండురంగ్ మాట్లాడుతూ, తనపై మరోసారి నమ్మకం ఉంచిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతానని పేర్కొన్నారు. కార్యకర్తలందరినీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ, జల్కె పాండురంగ్ నాయకత్వంలో పార్టీ మండలంలో ప్రజాదరణ పొందిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (అక్షర విజేత ):-** మోత్కూరు మండలం లోని దాచారం గ్రామానికి చెందిన శిరంశెట్టి ఉపేందర్ ఇటీవల మృతి చెందగా అతని స్నేహితులు వారి కుటుంబానికి 5500 ఆర్థిక సహాయాన్ని అందించారు స్నేహితుని కుటుంబానికి అన్నివేళలా అందుబాటులో ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పిస్తూ కష్టకాలంలను తోడుంటామని స్నేహితులు అందరూ కలిసి వారి కుటుంబానికి చేసిన సాయాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు ఈ కార్యక్రమంలో సమ్మెట నరేష్, నవీను,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# యువ న్యాయవాది హత్య.. చేవెళ్ల కోర్టు బహిష్కరణతో భగ్గుమన్న న్యాయవాదుల ఆగ్రహం





**అక్షర విజేత, చేవెళ్ల :** హైదరాబాద్, ఫిబ్రవరి బుధవారం హైదరాబాద్ శివారులోని మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలో యువ న్యాయవాది దారుణ హత్యకు గురికావడం కలకలం రేపింది. స్వప్న (34) అనే న్యాయవాదిని గుర్తుతెలియని దుండగులు గొంతు కోసి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు గల కారణాలపై పలు కోణాల్లో విచారణ కొనసాగుతోంది. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ చేవెళ్ల కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసనకు దిగారు. న్యాయవాదుల భద్రతపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. యువ న్యాయవాది హత్యతో న్యాయవర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొనగా, న్యాయవాదుల రక్షణ అంశంపై మరోసారి చర్చ మొదలైంది.

# ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆరో వార్డులో డ్రైనేజీ సమస్యను తక్షణ పరిష్కారం చేసిన బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి పుట్టి రాధ మురళి



**అక్షరవిజేత, ఆర్మూర్:** ఆర్మూర్ పట్టణం కొటార్మూర్ ఆరో వార్డులో ప్రభుత్వం వేయించిన డ్రైనేజీ కారణంగా ప్రజలకు నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న సమస్యను బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి పుట్టి రాధా మురళి తక్షణమే పరిష్కరించారు. భరత్ చంద్ర స్కూల్ ముందు వేసిన డ్రైనేజీ కారణంగా కాలనీవాసులు, ముఖ్యంగా చిన్నపిల్లలు స్కూల్‌కు వెళ్లేందుకు, వృద్ధులు నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిస్థానికులుతెలియజేయగానే ఆయన వెంటనే స్పందించారు. అధికారులకు పలుమార్లు తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గమనించిన పుట్టి రాధా మురళి స్వంత ఖర్చులతో జేసీబీని ఏర్పాటు చేసి, డ్రైనేజీ పక్కన మొరం వేసి దారిని సరిచేయించారు. దీంతో విద్యార్థులు సురక్షితంగా స్కూల్‌కు వెళ్లే అవకాశం కలగడంతో పాటు, వృద్ధులు కూడా సులభంగా నడిచే పరిస్థితి ఏర్పడింది. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ, మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా అభివృద్ధిని చూపిస్తున్న నాయకుడిగా పుట్టి రాధా మురళిని కాలనీవాసులు అభినందించారు. ఇలాంటి అభివృద్ధి దృక్పథం ఉన్న వ్యక్తులకు ఓటు వేసి, కాలనీలో మరింత అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని స్థానికులు కోరారు.



# పెబ్బేర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జోరు



**అక్షర విజేత పెబ్బేరు :** కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థు ప్రజలతో కలిసి ఇంటింటికి తిరిగి గడపగడపకు కాంగ్రెస్ హస్తంగుర్తు పట్టుకొని ఓట్లు అడిగిన అక్కిశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, కాంగ్రెస్ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలలో అద్భుతంగా చేసామని టిఆర్ఎస్.ప్రభుత్వంలో ప్రవేశ పెట్టలేదని దయచేసి టిఆర్ఎస్.మాయమాటలను నమ్మి ఓటు వేసి మోసపోకండి అని, కాబట్టి మీయొక్క అమూల్యమైన ఓటును హస్తంగుర్తుకు ఓటేసి మీ వార్డులను అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు,ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ సంచులు, పాలిథిన్ కవర్లు నిషేధించాలని గత 1761వ బుధవారాలు ప్రచారం నిర్వహించిన శ్రీమాన్ కొట్టురు అశోక్





**అక్షరవిజేత,ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణంలో ప్రతి బుధవారం క్రమం తప్పకుండ ఈ రోజు బుధవారంతో 1761వ వారం ఒక ఆలోచన పరుడు సమాజాన్నే మార్చ గలడు పాలిథీన్ ఓ భూతం మట్టుబెట్టండి. పాలిథీన్ సంచుల వాడకం పర్యావరణానికి మన వంతుగా చేసే అపకారం నిత్యం రోగాలతో సతమవుతూ బాధలూ,భయాలతో జీవించడానికి పునాదులు తవ్వకుందామా మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కుందామా చేతులు కాలాకే ఆకులు పట్టుకుందామా అవగాహన పెంచుకుందాం మనసు మార్చుకుందాం పాలిథీన్ సంచులకు, ప్లాస్టిక్ వాడకానికీ 'నో' చెబుదాం బట్టతో, నార(జూట్),పేపర్ తో చేసిన సంచీలను వాడదాం.పర్యావరణాన్ని మనవంతుగా కాపాడదాం కేవలం మాటలు చెబితే ప్రజల మనసుల్లో మార్పు రాదని, తెలంగాణను ప్లాస్టిక్/ పాలిథీన్ రహిత రాష్ట్రం'గా తీర్చిదిద్దాలన్న ధ్యేయంతో పర్యావరణ ప్రేమికుడుగా సొంత కర్చుతో ఇప్పటికే లక్షలల్లో బట్టసంచులు/ జూట్/ పేపర్ బ్యాగులను పంపిణీ చేశాను.ఇప్పటికి 1761 వారాలుగా ఆర్మూర్ సంతలో ప్రతివారం తప్పకుండ బట్ట సంచులు ఉచిత పంపిణీ చేశాను.ఇంకా చేస్తాను.అంతేకాకుండాపనుల మీద ఇతర ప్రాంతాలకు వెల్లి కూడ ప్రచారం చేయడం జరుగుతుంది.ఇట్లు మీ సమాజ సేవకులు "శ్రీమాన్ కొట్టూర్ అశోక్" ఆర్మూర్ అండ్ హైదరాబాద్

# ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల సురక్షిత మధ్యాహ్న భోజనం కోసం వంటగది నిర్మాణం..



**అక్షరవిజేత మామడ:** మామడ మండలంలోని కమల్ కోట్ గ్రామం లో ప్రాథమికొన్నత పాఠశాలలో ఎన్ఆర్ఆజీఎస్ ద్వారా చేపడుతున్న వంటగది నిర్మాణపనులకు సర్పంచ్ రావుల ముత్యం రెడ్డి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించడానికి, సరైన వంటగది (కిచెన్ షెడ్) నిర్మాణం అత్యంత ముఖ్యమని అదేవిధంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేకదృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు ఉప సర్పంచ్ ప్రశాంత్,పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ ఉన్నారు.

# కార్మికుల హక్కుల కోసం ఈనెల 12న సమ్మె

### ఎంపీఓకు వినతిపత్రం అందజేత



**అక్షర విజేత గరిడేపల్లి :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మె నోటీసును గరిడేపల్లి ఎంపీఓ ఇబ్రహీంకు బుధవారం సిఐటియు (సీఐటీయూ) నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని, వివాదాస్పద విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. అలాగే, పేదల బతుకుదెరువుకు ఆధారమైన ఉపాధి హామీ పథకాన్ని 2025 చట్టం ప్రకారం పకడ్బందీగా కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాకూబ్, అమరవరపు శ్రావణ్, ఉపేందర్, రామారావు నాయక్, ఇషాక్, నవీన్, వీరబాబు, నాగరాజు, శేఖర్, మధు, వెంకటాచారి, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తన సొంత స్థలాన్ని శానాయిపల్లి నూతన గ్రామపంచాయతీ కి దానం చేసిన పెద్దిరెడ్డి వంశస్థులు



**అక్షర విజేత రేవల్లి, వనపర్తి ,ప్రతినిధి ;** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని ఇప్పుడు ఉన్నటువంటి గ్రామపంచాయతీ శిథిలావస్థకు చేరడంతో ఆ గ్రామ పెద్దిరెడ్డి వంశస్థులు నూతనంగా గ్రామపంచాయతీ తన సొంత స్థలాన్ని దానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బుధవారం గ్రామ సర్పంచ్ మేకల కృష్ణయ్య, ఉప సర్పంచ్ మండ్ల రాధా, గ్రామపంచాయతీ ఏఈ, ఎంపీడీవో, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పెబ్బేర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జోరు



**అక్షర విజేత పెబ్బేరు :** కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థు ప్రజలతో కలిసి ఇంటింటికి తిరిగి గడపగడపకు కాంగ్రెస్ హస్తంగుర్తు పట్టుకొని ఓట్లు అడిగిన అక్కిశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, కాంగ్రెస్ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలలో అద్భుతంగా చేసామని టిఆర్ఎస్.ప్రభుత్వంలో ప్రవేశ పెట్టలేదని దయచేసి టిఆర్ఎస్.మాయమాటలను నమ్మి ఓటు వేసి మోసపోకండి అని, కాబట్టి మీయొక్క అమూల్యమైన ఓటును హస్తంగుర్తుకు ఓటేసి మీ వార్డులను అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు, ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మూడో వార్డులో బిజెపి అభ్యర్థి కవిత భాస్కర్ యామాద్రి ఇంటింటి ప్రచారం




**అక్షరవిజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కవిత భాస్కర్ యామాద్రి ఆధ్వర్యంలో మూడవ వార్డు నందు ప్రచారం నిర్వహించడమైనది.ఇంటింటికి వెళ్లి కమలం పువ్వుకు ఓటు వేసి తనను గెలిపించాలని. గతంలో సైతం కౌన్సిలర్ గా మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా పనిచేసినటువంటి అనుభవం తనకు ఉందని,ఇప్పుడు తనపై పోటీలో ఉన్నటువంటి వివిధ పార్టీల అభ్యర్థులలో తాను మాత్రమే విద్యావంతురాలునని అంతేకాకుండా కౌన్సిల్లో సమస్యల పైన మాట్లాడేటటువంటి అనుభవం మరియు పరిజ్ఞానం ఉన్నటువంటి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడమైనది.ఈ ప్రచార కార్యక్రమంలో ఒబిసి మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు యామాద్రి భాస్కర్,బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, ఎలిగేటి విట్టల్, బిఎస్ఎన్ఎల్ మోహన్ రెడ్డి,లింగోజి,నాయిని భాస్కర్,సుదర్శన్, రఘు మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**అక్షరవిజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ రాజారాం నగర్ లో అభ్యర్థుల తో కలిసి ఎన్నికల ప్రచారంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అభివృద్ధి కావాలి అంటే బీజేపీ జెండా ఎగురాలి అని పట్టణ అభివృద్ధి కోసం200కోట్ల నిధులు తీసుకువచ్చిన ఘనత తనది అని ఇక ఓడిపోయిన జీవన్ రెడ్డి మళ్ళీ ఎన్నికల కోసం మాత్రమే వచ్చి అభ్యర్థులను గెలిపించాలని కోరడం సిగ్గు చేటు అని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటి అని అందులో ఉన్నవారు ముందు జీవన్ రెడ్డి తో ఉన్నారు. ఇప్పుడు వినయ్ రెడ్డి తో ఉన్నారు. అని కౌన్సిలర్ గా వారు కేవలం స్వార్థం తో పని చేశారు అని ఎమ్మెల్యే గెలిచిన నుండి ఒక్క అవినీతి చేసిన ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా లో తల నరుకుంట అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు గండ్ల సాగర్,హారిణి,ప్రమీల గోపి మరియు సంబడి కుమార్,పెద్దోళ్ల భారత్,ఉదయ్ గౌడ్, మందుల బాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కమలాపూర్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షర విజేత కమలాపూర్:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ క్యాలెండర్ ను హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా సింగపూర్ లో అతని ఇంటి వద్ద ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హుజరాబాద్ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ బాబు క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం విలేకరులను ఆప్యాయంగా పలకరించి వారి మంచి చెడ్డలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ విలేకరులు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తారని ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి , వారదులుగా ఉంటున్నారని సమాజంలో విలేకరుల ప్రాముఖ్యతను ,గొప్పతనాన్ని, కొనియాడారు. అదేవిధంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ లోని సీ ఐ నవీన్ యాదవ్ చేతుల మీదుగా కూడా టీ జే యు కమలాపూర్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీ ఐ నవీన్ యాదవ్, ఎస్సైలు మధు, దిలీప్, ఏ సైలు, కానిస్టేబులు, టీ జే యు గౌరవ అధ్యక్షులు మౌటం కుమారస్వామి, అధ్యక్షులు పెరుక రమాకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, కార్యదర్శి పెండెం రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయక కార్యదర్శి జూపాక విక్రం, పీపుల్స్ డైరీ రిపోర్టర్ కుమ్మరి ప్రకాష్, పబ్లిక్ న్యూస్ రిపోర్టర్ ఎర్రం రమేష్, మనకలం రిపోర్టర్ యం డి సంధాని, గంటారావం రిపోర్టర్ కొలుగూరి లక్ష్మణ్, అక్షర విజేత న్యూస్ రిపోర్టర్ ఎర్రం రంజిత్ కుమార్, మన తెలంగాణ రిపోర్టర్ ఎలిమి రాజు పాల్గొన్నారు..

# గురుకుల మహిళ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ రవీందర్



**అక్షరవిజేత,ఆర్మూర్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ కళాశాల ఆర్మూర్ నందు ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవీందర్ ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. డాక్టర్ వివిధ రకాల క్యాన్సర్లు,క్యాన్సర్ కారకాలు మరియు క్యాన్సర్ నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి,ముఖ్యంగా నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్,లంగ్స్ క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బృందం డా.టి. శ్రేయ, స్వామి సులోచన, సిహెచ్ చంద్రశేఖర్,పి.శాంత,బి.ఆనంద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ చంద్రిక,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.శిరీష, అధ్యాపక బృందం, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి బుధవారం సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లను, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లను సైతం పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అంతకుముందు భీంగల్ లో ఎస్.ఎస్.టీ బృందాలు నిర్వహిస్తున్న తనిఖీల ప్రక్రియను పరిశీలించారు. అబ్జర్వర్ వెంట మున్సిపల్ కమిషనర్ గంగాధర్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# సమస్యలపై పోరాటం చేస్తూ, పిలిస్తే పలికే వ్యక్తిని

**అందుబాటులో ఉంటా మరోసారి ఆదరించండి.**

**ఇబ్రహీంపట్నం 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముత్యాల శ్యామల భాస్కర్.**





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 1వ వార్డు అభ్యర్థిగా ముత్యాల శ్యామల భాస్కర్ అందుబాటులో ఉంటా మరోసారి ఆదరించండి అని అన్నారు. గతంలో కూడా ఇక్కడి నుండి ఎంపీటీసీగా, కౌన్సిలర్ గా గెలిపించారని, అదే ఆధార అభిమానులతో మళ్లీ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో ఈనెల 11 న మీ అమూల్యమైన ఓటును బిజెపి బలపరిచిన అభ్యర్థిగా కమలం పువ్వు పై వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని వార్డు సభ్యులను కోరారు. బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాలతో పాటు మున్సిపాలిటీలకు అనేక నిధులు అందజేసి, దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఈ ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుంది అన్నారు. 1 వార్డు సమస్యలపై అనేక విధాలుగా పోరాటం చేసి అండర్ డ్రైనేజీ కానీ, మంచినీటి పైపులైన్లు గాని, సీసీ రోడ్లు గాని, వివిధ అభివృద్ధి పనులను చేస్తూ ఈ వార్డులోనే పోరాటం చేస్తూ... ఇక్కడే ప్రాతినిథ్యం వహిస్తున్నాను అన్నారు. ఇంకా కూడా సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు చేయాల్సినవి ఉన్నాయని, రజక సంఘం కమ్యూనిటీ హాల్, ధోబి గాట్ పనులు ప్రారంభించామని త్వరలోనే అవి పూర్తి చేస్తామని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, పిలిస్తే పలికే వ్యక్తిగా అందరికీ అందుబాటులో ఉంటానని 1వ వార్డు కౌన్సిలర్ గా ఆదరించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# 13వ వార్డులో హోరెత్తుతున్న సిపిఎం ప్రచారం:

**సుత్తి కొడవలి నక్షత్రం' గుర్తుకే మా ఓటు అంటున్న జనం**



**అక్షర విజేత: హన్మకొండ/పరకాల :** పరకాల పురపాలక పరిధిలోని 13వ వార్డులో సిపిఎం అభ్యర్థి బొచ్చు సుమలత రాజు ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. బుధవారం వార్డులోని పలు వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ, ఎర్రజెండా అండతోనే సామాన్యుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆమె ప్రజలకు వివరించారు.ప్రచారంలో భాగంగా సుమలత రాజు మాట్లాడుతూ.. వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఎద్దడి, వీధి దీపాల వంటి మౌలిక వసతుల కల్పనలో గత పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడేది ఒక్క సిపిఎం మాత్రమేనని, తనను గెలిపిస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుండే ఎర్రజెండాను ఆదరించాలని, మీ అమూల్యమైన ఓటును సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.

# అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన విద్య... సద్వినియోగం చేసుకోవాలి! సర్పంచ్ లక్ష్మిరాజారెడ్డి.



**అక్షరవిజేత మామడ:** అంగన్వాడీ కేంద్రాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చిట్యాల లక్ష్మి అన్నారు. మండలంలోని పొన్కల్ గ్రామంలో చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. అంగన్వాడీల్లో చిన్నారులకు నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ రాజారెడ్డి, సూపర్ వైజర్ శ్యామల ఉన్నారు.

# బుద్ధారం యాదవ కాలనీకి రోడ్డు ఏర్పాటు..



**అక్షర విజేత రేవల్లి, వనపర్తి ,ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాలపేట మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో యాదవ కాలనీకి గ్రామ పెద్దల సహకారంతో బుధవారం రోజు రోడ్డును ఏర్పాటు చేశారు. చాలా ఏళ్ళుగా యాదవ కాలనీకి వెళ్లాలంటే రెండే దారులు ఉండటం చాలా దూరం కావడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు..సమస్య చాలా కఠినంగా ఉండడంతో గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు, కుల సంఘాల పెద్దలు అందరూ కలసి అక్కడున్నటువంటి వారిని ఒప్పించి మెయిన్ రోడ్డు నుండి యాదవ కాలనీకి దారి చేయడం జరిగింది. దీంతో అక్కడ నివసించే ప్రజలకు తక్కువ దూరం కావడం, కాలనీకి రోడ్డు ఏర్పడటం వలన సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖరయ్య, ఉప సర్పంచ్ శివాజీ, బిళ్ళకంటి రాజు,శ్రావణ్ కుమార్, వెంకటయ్య,కావలి కృష్ణయ్య,పెంటారావు,అర్రు విష్ణు,వార్డు మెంబర్లు కుర్మయ్య,లక్ష్మయ్య, నరేందర్,బొగ్గు కుర్మయ్య శ్రీకాంత్,వెంకటేష్, దస్తగిరి,వడ్డె లక్ష్మీ,మరియు కావలి అంజి, శ్రీను, మాసయ్య, తోళ్ల రవి, భగవంత్,పుల్యా నాయక్, హనుమంతు, అర్జునయ్య, రామస్వామి, మన్నెం, చంద్రమౌళి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు...

# హైదర్ షాకోట్‌లో భూమి కబ్జా యత్నం..

**రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు**

**యజమాని బెల్లి రవికుమార్ యాదవ్**






**అక్షర విజేత రాజేంద్రనగర్ :** గండిపేట మండలం హైదర్ షాకోట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 18/4లో మొత్తం 39 ఎకరాలు 24 గుంటల భూమి ఉన్నట్లు యజమాని బెల్లి రవికుమార్ యాదవ్ తెలిపారు. ఇందులో 31 ఎకరాలు 18 గుంటల భూమిని దేశ సేవ నిమిత్తం గతంలో మిలటరీ అధికారుల అవసరాల కోసం అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. 1976 సంవత్సరంలో 21 ఎకరాలు 39 గుంటల భూమికి నష్టం పరిహారం కూడా చెల్లించారని, అప్పట్లో ఆదాయపు పన్ను సైతం చెల్లించినట్లు తెలిపారు.మిగులు భూమి ఇప్పటికీ మిలటరీ అధికారుల అధీనంలోనే ఉండగా, దానిపై కూడా తాము చట్టపరంగా పోరాటం చేస్తున్నామని చెప్పారు. అదే సర్వే నంబర్‌కు సంబంధించిన ఒక వైపున 1 ఎకరం 36 గుంటల భూమి తమదేనని, దానిని చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి ఉన్నట్లు రవికుమార్ యాదవ్ తెలిపారు. అయితే ఈ భూమి మాదని సర్వే నంబర్ 15తో తప్పుడు దస్త్రాలను సృష్టించి, జంగారెడ్డి పావని రెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యంగా జేసీబీలతో ప్రహరీ గోడను కూలగొట్టి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ వద్ద కోర్టు ఆర్డర్ మిలటరీ అధికారుల నుండి ఎన్వోసీ రెవెన్యూ అధికారుల నుండి ఎన్‌ఓసి తమ భూమిగా పేర్కొంటూ అన్ని పత్రాలు ఉన్నాయన్నారు. తప్పుడు పత్రాలతో భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు బెల్లి రవికుమార్ యాదవ్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

**మండల కమిటీ ఎన్నిక**




**అక్షర విజేత పిట్లం 4 :** పిట్లం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో టిఎస్ యూటీఎఫ్ పిట్లం మండల కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు ప్రకటించారు పిట్లం మండల అధ్యక్షులుగా బస్వయ్య గారిని, ప్రధానకార్యదర్శిగా ఎ.కృష్ణ గారిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కోశాధికారి రూప్ సింగ్ గారు మాట్లాడుతూ, నూతన పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టెట్ ను రద్దు చేయాలని, పెండింగ్ కరువు భత్యం, పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, హేతుబద్ధీకరణ పేరుతో ఉపాధ్యాయ పోస్టులను తగ్గించడం సరైంది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గణపతి జాదవ్, కుటుంబ సంక్షేమ నిధి కార్యదర్శి యం గోపాల్ కార్యవర్గ సభ్యులు మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# అన్నారం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహణ

**అక్షర విజేత పిట్లం4 :** పిట్లం మండలం అన్నారం గ్రామంలో పిట్లం పశువైద్య శాఖ మరియు పశు గణాభివృద్ధి సంస్థ, నిజామాబాద్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 48 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించగా, 78 దూడలకు నటల నివారణ మందులు వేయడం జరిగింది. అలాగే 67 ఆవులు మరియు గేదెలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రూపా దస్తగౌడ్, పశువైద్య సహాయురాలు సవిత, గోపాలమిత్ర పర్యవేక్షకుడు బస్వరాజ్, గోపాలమిత్ర అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పశువైద్య అధికారి డా. పి. సంతోష్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణ రైతులకు ఎంతో కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పాఠశాల ప్రహరి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!

**మండల ప్రజా ప్రతినిధులు!!**




**అక్షర విజేత,శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలకు ఉపాధి హామీ పథకం విధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు అయినందున ప్రహరీ గోడను ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి మరియు సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్ ఉపసర్పంచ్ ఇసుగారి గారి మల్లేష్ ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తాజా మాజీ జడ్పీ కో ఆప్షన్ మన్సూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణ గౌడ్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, గ్రామ శాఖ ముద్దగళ్ళ లక్ష్మీ నరసయ్య, స్కూలు ఉపాధ్యాయురాలు, సీనియర్ నాయకుడు కొతపేట యాద గౌడ్ బసంపల్లి రామ గౌడ్, వార్డు సభ్యులు, ముయ్యడ్డి ముత్యాలు, కామల్యగారి మల్లేశ్వరి నర్సింహులు,షేర్పల్లి నరేష్, పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ రెడ్డిపల్లి సరూపఅశోక్,కొవ్వూరి యాదగిరి,మరియు మాజీ వార్డు సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్, కొవ్వూరి వెంకటేష్,వంజరి కొండల్,ముయ్యడ్డి సింహం,కుంట రాజు, కామ్లయ్యగారి లక్ష్మీనారాయణ, మరియు పి ఎం జి యువసేన సభ్యులు దొడ్ల అశోక్,పైనం యాదగిరి,గొట్టిముక్ల వెంకటేష్,బాసంపల్లి సుదర్శన్ గౌడ్,పత్రాల త్రినేష్ గౌడ్,కాముని నగేష్ పత్రాల రాజు,కామల్యగారి ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

**స్పీకర్ సహకారంతో 30వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా**

**30వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాకి విజయలక్ష్మి నాగరాజు ముదిరాజ్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని 30వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాకి విజయలక్ష్మి నాగరాజు ముదిరాజ్ అన్నారు. బుధవారం 30వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాకి విజయలక్ష్మి నాగరాజ్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్పీకర్ సహకారంతో వార్డుకు అధిక నిధులు తీసుకువచ్చి 30వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.30వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ, పనులు పూర్తి చేస్తానని తెలిపారు. మీ కుటుంబంలో ఒకరిగా మలుచుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష జరిపారు. నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ ఏర్పాట్ల గురించి కమిషనర్ దిలీప్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ ముద్రణ గురించి ఆరా తీశారు. గోప్యతను పాటిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ముద్రణ జరిపించాలని, పోలీసు భద్రత మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించి జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తయిన మీదట వివరాలు ఎక్కడ కూడా బయటకు వెల్లడి కాకుండా చూడాలని, ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ముద్రణ అనంతరం సాఫ్ట్ కాపీలను పూర్తిస్థాయిలో హార్డ్ డిస్క్ నుండి కూడా తొలగించేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల సంఘం క్రిమినల్ చర్యలు చేపడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని బ్యాలెట్ పత్రాల ముద్రణ విషయంలో ఎంతో అప్రమత్తతో వ్యవహరించాలని అన్నారు. కాగా, పోలింగ్ కేంద్రాలలో కనీస సదుపాయాలను మరోమారు క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు అదనంగా పోలింగ్ సిబ్బందిని కేటాయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ముగిసిన వెంటనే గట్టి బందోబస్తు మధ్యన బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ సెంటర్ కు తరలించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని ఘనంగా సన్మానించిన శివంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం!

సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో!!





**అక్షర విజేత,శివంపేట :** శివ్వంపేట గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మొదటిసారి గ్రామపంచాయతీకి వచ్చిన సందర్బంగా స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్ ,వార్డు సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ మాజీ జిల్లా కో ఆప్షన్ నెంబర్ మన్సూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాల లక్ష్మీ నరసయ్య బాసంపల్లి రామా గౌడ్ వార్డు సభ్యులు కమలయ్య గారి మల్లేశ్వరి నర్సింలు పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ శేరిపల్లి నరేష్ కొవ్వూరి యాదగిరి ముత్యాలు రెడ్డిపల్లి అశోక్ అనాయకులు దొడ్ల అశోక్ పోచ గౌడ్ వంజరి కొండల్ కమలయ్య గారి లక్ష్మీనారాయణకుంట రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ మహిళ హత్య కేసు ఛేదన: 24 గంటల్లో నిందితురాలి అరెస్ట్ సీసీ కెమెరాలే కీలకం





**అక్షర విజేత,దుండిగల్ :-** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన వృద్ధ మహిళ హత్య కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించి నిందితురాలిని అరెస్టు చేయడం ప్రశంసనీయంగా నిలిచింది. ఈ కేసు వివరాలను బుధవారం దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మెద్చల్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) శంకర్ రెడ్డి వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చర్చ్ గాగిల్లపూర్ గ్రామానికి చెందిన చిన్నబట్టిని సుశీలమ్మ (85) అనే వృద్ధ మహిళ హత్యకు గురైంది. ఈ ఘటనకు సంబంధించి అదే గ్రామానికి చెందిన పి. కవిత (36) అనే మహిళను నిందితురాలిగా గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. నిందితురాలు గత 15 రోజులుగా మృతురాలి ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తూ ఆమె నమ్మకాన్ని సంపాదించుకున్నట్లు దర్యాప్తులో తేలిందని ఏసీపీ తెలిపారు.ఫిబ్రవరి 2న మధ్యాహ్న సమయంలో వృద్ధ మహిళ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెపై దాడి చేసి హత్య చేసిన నిందితురాలు, అనంతరం బంగారు చెవి కమ్మలు, ఉంగరాన్ని అపహరించినట్లు పోలీసులు వెల్లడించారు. దొంగిలించిన ఆభరణాలను స్థానిక ఆభరణాల దుకాణంలో విక్రయించినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయిందన్నారు. ఈ కేసు ఛేదనలో సీసీ కెమెరాల ఫుటేజ్ కీలక పాత్ర పోషించిందని ఏసీపీ శంకర్ రెడ్డి తెలిపారు. చర్చ్ గాగిల్లాపూర్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా నిందితురాలి కదలికలను గుర్తించిన పోలీసులు, సీసీఎస్, ఎస్‌వోటీ బృందాల సహకారంతో దర్యాప్తును వేగవంతం చేసి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. నిందితురాలిని బుధవారం రాత్రి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఆమె వద్ద నుంచి ఒక జత బంగారు చెవి కమ్మలు, ఉంగరం, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గత ఘటనలే నేటి భద్రతకు బాటలు వృద్ధ మహిళ హత్య జరిగిన ప్రాంతానికి సమీపంలోని మేరీమాత చర్చ్ వద్ద ఐదేళ్ల క్రితం కూడా ఒక హత్య ఘటన చోటుచేసుకున్న విషయాన్ని గుర్తు చేసిన ఏసీపీ, అప్పట్లోనే భద్రతను మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో స్థానిక నివాసి శ్రీకర్ రెడ్డికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఆయన స్పందించి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్లే నేటి ఘటనలో స్పష్టమైన ఆధారాలు లభించి కేసు వేగంగా ఛేదించగలిగామని చెప్పారు. ఈ సందర్భంగా శ్రీకర్ రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు.ప్రజలకు ఏసీపీ సూచనలు ఇళ్లలో పనికి పెట్టుకునే వారి పూర్తి వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని, వారి నేపథ్యాన్ని ముందుగానే నిర్ధారించుకోవాలని ఏసీపీ శంకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. పనివారితో వ్యక్తిగత విషయాలు, విలువైన సమాచారం పంచుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. షాపులు, అపార్ట్‌మెంట్లు, పెద్ద భవనాల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ,"ఇది కేవలం పోలీసులకు సహకారం మాత్రమే కాదు... మన కుటుంబం, మన పరిసరాల భద్రతను మనమే కాపాడుకున్నట్లవుతుంది" అని పేర్కొన్నారు.పోలీసులకు అభినందనలు రివార్డుల హామీ ఈ క్లిష్టమైన కేసును చాకచక్యంగా, వేగంగా ఛేదించిన దుండిగల్ పోలీసులను ఏసీపీ శంకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన అధికారులకు, సిబ్బందికి తగిన రివార్డులు అందజేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కేసు దర్యాప్తులో దుండిగల్ ఎస్‌హెచ్‌ఓ పి. సతీశ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ డా. దళ్ నాయుడు, ఇన్‌స్పెక్టర్ సుందర్ రెడ్డి, ఎస్ఐలు టి. శంకర్, రాజేష్, శ్రీనివాసరావు, కే. రంజిత్ రెడ్డి, డీఎస్ ఈశ్వర్‌తో పాటు దుండిగల్ పోలీస్ సిబ్బంది సమిష్టిగా పనిచేశారని తెలిపారు.

## కాగజ్ నగర్ ఎన్నికలు
## బీఆర్ఎస్ ప్రచారంలో కోనేరు కోనప్ప జోరు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమరంభీం జిల్లా, కాగజ్ నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకుంది. వార్డు 25 అభ్యర్థి కుడుక శ్రీను, వార్డు 30 అభ్యర్థి మాణిక్యానికి పలువురు నాయకులు మద్దతు ప్రకటించారు. పట్టణంలో కార్ ర్యాలీలతో ప్రచారం కొనసాగుతుండగా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పార్టీ నేతలు తెలిపారు. ఈ ప్రచారంలో కోనప్ప కీలక పాత్ర పోషిస్తున్నారు

## కాగజ్ నగర్ మున్సిపాలిటీలో
# 130 మంది అభ్యర్థులు పోటీ




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులకు ఎన్నికల ప్రక్రియలో 170 నామినేషన్లు దాఖలు కాగా, 34 ఉపసంహరణల అనంతరం 130 మంది అభ్యర్థులు తుది పోటీలో నిలిచారు. బీజేపీ నుంచి 30, కాంగ్రెస్ నుంచి 29, బీఆర్ఎస్ నుంచి 27 మంది అభ్యర్థులు . AIMIM, BSP, CPM, JSP, స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో ఉన్నారు. ఈ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగనున్నాయి.

# "క్యాన్సర్ కు అవగాహనే ప్రధమ చికిత్స "



ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వాకథాన్





**అక్షర విజేత ఖమ్మం:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా, ఖమ్మంలోని (ఆరోగ్య హాస్పిటల్‌లోని) జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నేడు ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు క్యాన్సర్ అవగాహన వాకథాన్ నిర్వహించారు. క్యాన్సర్ నివారణ, తొలిదశ గుర్తింపు (ఎర్లీ డిటెక్షన్), సమయానుకూల చికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం గా ఈ వాకథాన్ నిర్వహించామన్నారు. క్యాన్సర్ చికిత్సలో అవగాహనే మొదటి - అత్యంత ముఖ్యమైన అడుగు అనే బలమైన సందేశం ప్రజలకు చేరాలన్నారు . "క్యాన్సర్ కు అవగాహనే ప్రధమ చికిత్స" అనే నినాదం తో ఈ వాకథాన్ ఉదయం 7:00 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై, గవర్నమెంట్ హాస్పిటల్, ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వద్ద ముగిసింది. వివిధ వయస్సుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్యాన్సర్ అవగాహనకు తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సుధాకర్ కొట్లపాటి మాట్లాడుతూ... ఈ వాకథాన్ ప్రధాన లక్ష్యం ప్రజలకు క్యాన్సర్‌కు సంబంధించిన సాధారణ లక్షణాలు, ప్రమాదకర కారణాలు (రిస్క్ ఫ్యాక్టర్స్), అలాగే తొలిదశలో స్క్రీనింగ్ ఎంత ముఖ్యమో వివరించడం అని తెలిపారు. ఖమ్మం వంటి టియర్-3 నగరాల్లో అవగాహన లోపం మరియు ఆలస్యంగా ఆసుపత్రికి రావడం వల్ల చాలా సందర్భాల్లో క్యాన్సర్ చివరి దశల్లో గుర్తించబడుతోందన్నారు. ఈ వాకథాన్ ద్వారా తొలిదశ అవగాహన అనేక ప్రాణాలను కాపాడగలదని, కుటుంబాలపై పడే మానసిక , ఆర్థిక భారం తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ఒకప్పుడు క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా భావించబడినప్పటికీ, నేటి ఆధునిక వైద్యంతో తొలిదశలో గుర్తిస్తే చాలా క్యాన్సర్లు పూర్తిగా నయం కావచ్చని తెలిపారు. అయినప్పటికీ, అవగాహనే ఇంకా అతిపెద్ద సవాలుగా ఉందన్నారు. కాబట్టి చిన్న లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. అనంతరం జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నుక్కసాని సుబ్బారావు, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్.హరీష్ రావూరి, ఆంకోపాథాలజిస్ట్ డాక్టర్ అమృత జి లు మాట్లాడుతూ...జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఒకే చోట సంపూర్ణ క్యాన్సర్ చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. ఇక్కడ 4ఆ ట్రూ బీమ్ రేడియేషన్ థెరపీ వంటి ప్రపంచస్థాయి ఆధునిక సాంకేతికతతో పాటు, ఖచ్చితమైన నిర్ధారణకు ఉపయోగపడే అత్యాధునిక పెట్ -సి టి స్కానర్ సౌకర్యం ఉందన్నారు. అనుభవజ్ఞులైన ఆంకాలజీ వైద్య బృందం ఆధునిక మౌలిక వసతులతో, ఖమ్మం మరియు పరిసర జిల్లాల ప్రజలకు ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్సను దగ్గరగా అందించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. మరిన్ని వివరాలకు : సాయి -- 96765 87770.

## హస్తం గుర్తుకు ఓటు
## వేసి గెలిపిస్తే వార్డు రూపురేఖలు మారుస్తా

18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం : -** హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే, 18 వ వార్డు రూపురేఖలే మార్చేస్తామని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్ అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బార్ల మంగ జగదీశ్వర్ యాదవ్ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గత 2 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలతో పేద ప్రజలకు చేయూతగా నిలిచిందని, ప్రస్తుతం వార్డులో అవసరం ఉన్నచోట అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు ఏర్పాటు చేసి, తాగునీటికి కొత్త పైపులైన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని 18 వ వార్డులోనే పాత బస్టాండ్ లో శాశ్వతంగా నిర్మిస్తున్నామని, నన్ను గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు అదేవిధంగా విజయ థియేటర్ స్థలంలో నూతన ఫంక్షన్ నిర్మించి పేదలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును ప్రజలందరూ హస్తం గుర్తుపై వేసి తనను గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇందిరాల రమేష్, నాయకులు తాళ్లపల్లి కృష్ణ, ఓనమాల రవీందర్, రొడ్డ అశోక్, సుధాకర్ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ది అభివృద్ధి వాదం

కాంగ్రెస్, బీజేపీ లది

అధికార మదం, అవినీతి, అరాచకం





**అక్షరవిజేత, ఆర్మూర్ :** కేసీఆర్ హయాంలో ప్రతీఇంట్లోసంక్షేమం, ప్రతీకంట్లో సంతోషంకాంగ్రెస్ ది ప్రజా పాలన కాదు, ప్రతీకార పాలనకాంగ్రెస్ బీజేపీల అవినీతికి ఆర్మూరు అడ్డాగా మారింది గెలిచినా, ఓడినా నేను మీ సేవకుడినే ఎమ్మెల్యేగా మీకే ఆపదొచ్చినా అండ గా నిలిచా మీకే కష్టమొచ్చినా నా కష్టమనుకున్న రాత్రింబవళ్ళు మీ ఇంటి కొడుకులా పనిచేశా మీరు మాయింటి కొస్తే బువ్వపెట్టా నేను మీ ఇంటికొచ్చి బువ్వ తిన్న బీఆర్ఎస్ గెలిస్తేనే మళ్లీ అభివృద్ధి బాటలో ఆర్మూర్ పట్టణం ప్రజలు అన్ని వార్డు ల్లో బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలిముచ్చటగా మూడోసారి ఆర్మూర్ లో గులాబీ జెండా ఎగరడం తధ్యం బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పలు వార్డుల్లో ఇంటింటికీ తిరిగి జీవన్ రెడ్డి ప్రచారం జీవన్ రెడ్డికి బ్రహ్మరథం పట్టిన ఆర్మూర్ పట్టణ ప్రజల బీఆర్ఎస్ ది అభివృద్ధి వాదమని,కాంగ్రెస్,బీజేపీ లది అధికార మదం, అవినీతి,అరాచకం అని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్మూర్ పట్టణం లోని పలు వార్డుల్లో బుధవారం జీవన్ రెడ్డి ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆర్మూర్ పట్టణ ప్రజలు జీవన్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు.అన్నా మీరున్నప్పుడే మంచిగుండే. మిమ్మల్ని ఓడించి తప్పు చేసామంటూ పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఉదయం నుంచి రాత్రి వరకు విరామం లేకుండా 13వ వార్డ్ లో పోల రాము,35వ వార్డ్ లో బీ.నర్సయ్య ,15వ వార్డ్ లో మట్టెల శ్రీమాలిక ప్రవీణ్,7 వ వార్డ్ లో క్రాంతి గౌడ్,8వ వార్డ్ లో శారద దినేష్ ,9 వ వార్డ్ లో ఇనోచ్ పాల్ (బబ్లూ) లను గెలిపించి ఆర్మూర్ మునిసి పాలిటీ లో గులాబీ జెండాను ఎగురేయాలని జీవన్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన పలు సభల్లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో ప్రతీఇంట్లోసంక్షేమం, ప్రతీకంట్లో సంతోషం కనిపించగా కాంగ్రెస్ అరాచక పాలనలో ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదం తాండవిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ది ప్రజా పాలన కాదు, ప్రతీకార పాలన, ఇందిరమ్మ రాజ్యం కాదు ప్రజలను హింసించే ఎమర్జెన్సీ రాజ్యం అని ఆయన మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పథంలో దూసుకు పోయిన ఆర్మూర్ నేడు కాంగ్రెస్ బీజేపీల అవినీతికి ఆర్మూరు అడ్డాగా మారిందని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.గెలిచినా, ఓడినా నేను మీ సేవకుడినే. ఎమ్మెల్యేగా మీకే ఆపదొచ్చినా అండ గా నిలిచా.మీకే కష్టమొచ్చినా నా కష్టమనుకున్న. రాత్రింబవళ్ళు మీ ఇంటి కొడుకులా పనిచేశా. మీరు మాయింటి కొస్తే బువ్వపెట్టా. నేను మీ ఇంటికొచ్చి బువ్వ తిన్న'అని ఆయన పేర్కొన్నారు.కేసీఆర్ ప్రభుత్వ హయాం ఆర్మూర్ పట్టణానికి స్వర్ణ యుగమన్నా రు. రేవంత్ సర్కార్ రాక్షస పాలనతో రాతియుగం దాపురించిందని జీవన్ రెడ్డి దుయ్యబట్టారు. లెక్కలేనన్ని పథకాలు ఇచ్చింది కేసీఆర్, తెచ్చింది నేను.ఆర్మూర్ పట్టణం తన హయాంలో ఎట్లుంది? నేడెట్లుంది ? అని ఆయన ప్రశ్నించారు. ఆర్మూర్ ప్రజలు ఎప్పటికీ చూడలేమ నుకున్నవి కొన్ని ఈ పదేళ్ళలో చూసారు. ప్రజలు.అసాధ్యమ నుకున్నవి తాను సుసాధ్యం చేసి చూపించానని ఆయన తెలిపారు. ఆర్మూర్ ను రెవెన్యూ డివిజన్ గా మార్పించి ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చా.ఆర్మూర్ లో అభివృద్ధి ఉట్టిపడేలా తొమ్మిదికి పైగా బైపాస్ రోడ్లు వేయించా. సిద్ధులగుట్ట కు రూ.20 కోట్లకు పైగా ఖర్చు పెట్టి ఘాట్ రోడ్డు వేయించడం ద్వారా ఆ పరమశివుడి దివ్య క్షేత్రాన్ని దేదీప్యమానం చేశా.ఆర్మూర్ పట్టణ ప్రతిష్ట చాటేలా అర్బన్ పార్క్ నిర్మించి తెలంగాణకే తలమానికంగా తీర్చిదిద్దానన్నారు. మీ ఇంట్లోనే నల్లా తిప్పితే మంచినీళ్లొ స్తున్నాయి. వృద్ధులు వితంతువులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు రూ.2016, వికలాంగులకు రూ. 4014 పెన్షన్లు ఇచ్చాం. పేదింటి ఆడపిల్లల పెండ్లిండ్లు వారి తల్లిదండ్రులకు భారం కాకూడదని కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు పెట్టి రూ.1,00,116ల చొప్పున ఇచ్చి ఆడపిల్లల పెండ్లిండ్లు జరిపించిన చరిత్ర కేసీఆర్ ది.ఆర్మూర్ కు వందపడకల ఆసుపత్రి సాధించా. కేసీఆర్ కిట్ ద్వారా తల్లికి చీరె, పుట్టిన బిడ్డకుబట్టలు, పిల్లల కోసం జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ ఆరోగ్య సామాగ్రి,ఆట వస్తువులు,దోమల తెర వంటివి శిశు రక్షణకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించామని ఆయన గుర్తు చేశారు. మగ పిల్లవాడు పుడితే రూ.12వేలు, ఆడపిల్ల పుడితే రూ.13 వేల నగదు ప్రోత్సాహకాలు ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. కిడ్నీ బాధితుల కష్టాలు తొలగించడానికి ఆర్మూర్ కు డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయించానన్నారు.అన్ని సామాజిక వర్గాలకు కులసంఘ భవనాలు, ఫంక్షన్ హాళ్లు నిర్మించా. వంద కోట్ల నిధులు తెచ్చి ఆర్మూర్ ను సుందర పట్టణంగా తీర్చిదిద్దానన్నారు. రూ. 15కోట్ల 60లక్షలతో పట్టణమంతా రోడ్లు వేయించానని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. పట్టణంలో 18పార్కులు నిర్మించానని, గూండ్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి రూ. 4కోట్లు మంజూరు చేయించానని, మల్లారెడ్డి చెరువు అభివృద్ధికి రూ.3కోట్లు మంజూరు చేయించానని,కోటి రూపాయల నిధులు వెచ్చించి 10జిమ్ లు ఏర్పాటు చేయించానని జీవన్ రెడ్డి వివరించారు.నిజాం సాగర్ కెనాల్ పై వంతెన నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయించానని, ఆర్మూరు అంబేద్కర్ చౌరస్తాను సుందరీక రించానని జీవన్ రెడ్డి అన్నారు.పుట్టిన రోజు నుంచి గిట్టే వరకూ ప్రజల బాగోగులకు భరోసా ఇచ్చిన ఖ్యాతి బీఆర్ఎస్ ప్రభుత్వానిదని జీవన్ రెడ్డి వివరించారు. ఇదంతా సీఎం కేసీఆర్ దయ వల్లే సాధ్యమైంది అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇలాంటి ఒక పథకమైనా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన తులం బంగారం, స్కూటీలు, పెంచి ఇస్తామన్న పెన్షన్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలు ఏమయ్యాయని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీయాలని ఆయన కోరారు. కాంగ్రెస్, బీజేపీ మాయలో పడకండని, ఈ రెండు అభివృద్ధి నిరోధక పార్టీలని ఆయన హెచ్చరించారు. ఓడినా, గెలిచినా తన జీవితమంతా ఆర్మూర్ ప్రజల సేవకే అంకితమని జీవన్ రెడ్డి విస్పష్టం చేశారు అన్నివర్గాల ప్రజలు తన ఆత్మబంధువు లన్నారు. ఎవరికి ఏ ఆపదొచ్చినా అన్నా అని పిలిస్తే నేనున్నానంటూ తోడుగా వస్తానని ఆయన అన్నారు. ఆర్మూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి శిఖరంగా మారుస్తానని ఆయన పేర్కొంటూ తనను ఓడించినందుకు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

**కేసీఆర్ ప్రజా దైవమని అభివర్ణించారు.**

అద్భుతమైన పాలనతో ఆయన దేశాన్నే కదిలించా రన్నారు. మళ్లీ కారే రావాలి, సారే కావాలి, ఈ అబద్దాల కాంగ్రెస్, జిత్తులమారి బీజేపీ పోవాలి అని అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే మళ్లీ అభివృద్ధి బాటలో ఆర్మూర్ పట్టణం పురోగమి స్తుందన్నారు. ప్రజలు అన్ని వార్డు ల్లో బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని ఆయన అర్ధించారు.ముచ్చటగా మూడోసారి ఆర్మూర్ లో గులాబీ జెండా ఎగరడం తధ్యమని, మునిసిపల్ ఎన్నికల్లో బీ ఆర్ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను పటిష్టం చేసేందుకు కాగజ్ నగర్ పట్టణంలోని కౌసర్ నగర్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో, వార్డులు 7, 8, 9, 24లలో మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, శాంతియుతంగా జరిగేందుకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక వార్డులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు.

# ధర్మకర్తలకే అవకాశం

# ఇవ్వాలి శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని సంఘం బస్తీ, ఆదర్శనగర్లో ఆధ్యాత్మిక వేత్త శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ ప్రజలకు ఉపయోగపడే, దేశభక్తి కలిగిన వారిని వార్డులకు ప్రతినిధులుగా ఎన్నుకోవాలని కోరారు. సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, వార్డు 20 నుంచి తాండ్ర గాయత్రి, వార్డు 18 నుంచి చంద్రి శవంతబాయి, వార్డు 11 నుంచి దెబ్బటి శ్రీనివాస్లను బీజేపీ అభ్యర్థులుగా నిలబెట్టామని తెలిపారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం, ట్రాఫిక్ సరిగా లేవని, పూర్తిస్థాయి ప్రక్షాళన అవసరమని ఆయన అన్నారు.

# మంగళపల్లి శ్రీనివాస్, ను ఆత్మీయంగా

# పరామర్శించిన ఎమ్మార్వో జాలి సునీత రెడ్డి..



**అక్షర విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి 4) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రం లో పల్లె వెలుగు రిపోర్టర్ మంగళపల్లి శ్రీనివాస్ తండ్రి మంగళపల్లి రాజయ్య, ఇటీవల యాక్సిడెంట్ కాగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మొగుళ్ళపల్లి ఎమ్మార్వో జాలి సునీత రెడ్డి. ఐదవ రోజు కార్యక్రమానికి వారి ఇంటికి వెళ్లి ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంట ఆర్ ఐ శివరామకృష్ణ, మొగుళ్ళపల్లి గ్రామ కార్యదర్శి సతీష్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు పుల్ల మల్లయ్య మిత్ర బృందం వివిధ మండలాల అధ్యక్షులు బంధుమిత్రులు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారు ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్

# తుమ్మల యుగంధర్ కి జన్మదిన శుభాకాంక్షలు

## జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు



**అక్షర విజేత ఖమ్మం :** రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పుట్టినరోజు వేడుకలు తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు ఎండి ఖాదర్ బాబు రావూరి సైదుబాబు ఆళ్ళ అంజిరెడ్డి గజ్జల వెంకన్న సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి నల్లమల వేణు నల్లమల ఆనందు నాళం సతీష్ మొదలుగునవారు శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దినదినాభివృద్ధి ఆకాంక్షించారు.



# శివగంగ ఆలయ చైర్మన్

# ఆల్లె కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,47వ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండలం చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడి కూడా రాకేష్ ముదిరాజ్. మహేశ్వరం వ్యాపార సముదాయాల సంఘం అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం. మహేశ్వరం హెల్త్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ పాండురంగయ్య. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ కనిగట్ల శ్రీశైలం. మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం ఉపకోశాధికారి కడమోని బాలయ్య. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య యాదవ్. గట్టుపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కృష్ణా నాయక్, తదితరులు పాల్గొన్నారు,

# మండల పరిషత్ కార్యాలయం లో

# తెలంగాణా సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ..



**అక్షర విజేత మామడ:** నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ సుశీల్ రెడ్డి ఆధ్వర్యం లో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.ఎంపీడీఓ సుశీల్ రెడ్డి తో పాటు ఉపేందర్, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

# ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి పట్టం కట్టండి

## ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రచారంలో

## పాల్గొన్న మల్లి బాబు యాదవ్





**అక్షర విజేత ఏదులాపురం :** మేనిఫెస్టో ప్రకారం మాట తప్పకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వ ఖజానా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల సంక్షేమం అభివృద్ధి కి పట్టం కట్టిన రేవంత్ ప్రభుత్వం చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను.. గెలిపించవలసిందిగా మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల ప్రచారం నిమిత్తం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి, గుర్రాలపాడు తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం బుధవారం నాడు మేకల మల్లిబాబు యాదవ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియతమ గౌరవనీయులైన మంత్రి, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరిక మేరకు పాలేరు నియోజకవర్గం లోని 12 గ్రామాలలో అభివృద్ధి కోసం ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందని, తొలిసారిగా జరుగుతున్నఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం తధ్యమని, ఆకాంక్షించారు. మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు పథకం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుబంధు పథకం, రేషన్ కార్డుల పంపిణీ, లాంటి కార్యక్రమాలు తెలంగాణ ప్రజలు అందరికీ రాజకీయా లకతీతంగా, వర్గాలకతీతంగా ప్రతి వ్యక్తికి చేరేటట్లుగా ప్రభుత్వం పని చేస్తున్నదని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేవలం తమ పార్టీ వారికే పని చేసిందని, దాదాపు పది సంవత్సరాలపాటు అరాచక అవినీతి, దోపిడీకి తెలంగాణ గురైందని, మళ్లీ అలాంటి పొరపాట్లు చేయకుండా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిబుర్ర మహేష్,మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, బొల్లం వెంకన్న, దాసరి బుర్రయ్య ఏదులాపురం మున్సిపాలిటీ యాదవ సంఘం అధ్యక్షులు నెత్తి కొప్పుల గోపరాజు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మాదరబోయిన శ్రీనివాసరావు గజ్జి సూర్యనారాయణ, మెండే వెంకటేష్ బుర్ర రాధాకృష్ణ, బొల్లినేని నవీన్ మరియు తదితర యాదవులు బంధుమిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వృద్ధుల నడుమ యుగంధరుడి జన్మదిన వేడుకలు




**అక్షర విజేత ఖమ్మం :** యువ నాయకుడు నవ ఖమ్మం నిర్మాణ తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమం లో వృద్ధుల నడుమ జరిగినవి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులు గా విచ్చేసిన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ వెంకటాయపాలెం సొసైటీ డైరెక్టర్ రావూరి సైదు బాబు ప్రముఖ పిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల గోపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వాహకులు బాణాల లక్ష్మణ్ వెన్న శ్రీధర్ (పండు) బొమ్మ ఉదయ్ వీరు తుమ్మల కుటుంబంతో మమేకమై వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు ఉపయోగకరమైన, పేదలకు అవసరమైన పనులు చేయాలి అని ఏదైతే తుమ్మల కోరుకుంటారో అదేవిధంగా. వారు అడుగులు ముందుకు వేస్తూ ఈరోజు వారి తనయుడు యుగంధర్ జన్మదిన వేడుకలు ఇలాంటి వృద్ధుల నడుమ చేసుకోవడం అనేది వారి ఆలోచనలకు నిదర్శనం. ఎందుకంటే యుగంధర్ ఏనాడు కూడా ఆడంబరాలకు దర్పాలకు పోకుండా అతి సామాన్య జీవితం గడుపుతుంటారు అలా వాళ్ళ ఆలోచనకు తగ్గట్టుగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని, ఏదైతే తమ పిల్లలకు కుటుంబాలకు సుఖాలకు సంతోషాలకు దూరంగా ఇలాంటి వృద్ధాశ్రమాలలో జీవనం సాగిస్తున్న ఇలాంటి వృద్ధులకు ఒక సంతోషకరమైన ఒక ఆనందకరమైన పండుగ లాంటి వాతావరణం కల్పించాలని అనుకోవడం చాలా గొప్పగా ఉన్నది. మీకు ఎవరూ లేరు అనుకోవటం పొరపాటు మీ అందరికీ మేమున్నాం మా నాయకుడు ఉన్నాడని తెలియజేయడం కోసమే ఇలాంటి ఆశ్రమాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి వాళ్లలో ధైర్యం నింపినట్టు అవుతుందని, రాబోయే రోజుల్లో యువత అనవసరమైన దుబారా ఖర్చులు చేయకుండా ఇలాంటి ప్రయోజనాత్మక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈరోజు యుగంధర్ జన్మదినం ఖమ్మం నగరంలోని వాడవాడలో వీధి వీధిలో మహిళలు యువత పెద్దవాళ్లు అనే తేడా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు తమ సొంత బిడ్డ పుట్టిన రోజు వేడుకలా భావించి ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య దనాల రమణ కాటన్ కొమరయ్య జట్ట కిష్టయ్య మరాటి యాదయ్య కాటం యాదయ్య దేవర వెంకన్న వట్టికూటి ఉమా ప్రసాద్ కుక్కల మహేష్,తుపాకుల మధు వాసంశెట్టి భరత్ మేకల అశోక్ కుంచపు వెంకటేశ్వర్లు, మద్దీ గోపి, నీల కంటేశ్వర్ రాజు, చిత్తూరు వెంకటేశ్వరరావు బలుసు లక్ష్మి సత్తు మంగ వట్టికూటి ఉమాదేవివాలూరి జాన్సీ, ఉరకొండ చంద్రిక,తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి విద్య సంస్థలతో కలిసి పనిచేయనున్న స్ఫూర్తి ఆర్గనైజేషన్



## స్ఫూర్తి ఆర్గనైజేషన్ కి అవకాశం కల్పించిన యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపిన

## స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ల యాదయ్య





**అక్షర విజేత మహేశ్వరం :** ఘట్కేసర్ డివిజన్ పరిధి కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలతో స్ఫూర్తి ఆర్గనైజేషన్ బుధవారం సామాజిక అవగాహన ఒప్పందం జరిగింది. సంస్కృతి విద్యా సంస్థలతో కలసి పని చేయడానికి స్ఫూర్తి ఆర్గనైజేషన్ అవకాశం కల్పించి యాజమాన్యం, డైరెక్టర్ ఎం. రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ జానకి రాములు , ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ హరిప్రసాద్,కు ప్రత్యేక ధన్యవాదాలు, ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య, ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, సభ్యులు మేకల సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

# ఎల్లారెడ్డి గూడలో కొబ్బరినూరి శేషు

# ఆధ్వర్యంలో త్రాగునీటి పైప్లైన్ మరమ్మత్తులు

## డివిజన్ అధ్యక్షుడు కొబ్బనూరి నాగేష్ ఆధ్వర్యంలో..



**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో త్రాగునీటి పైప్ లైన్ గేట్ వాల్ రిపేర్ చేయించి అందుబాటులోకి తీసుకొచ్చిన కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు ఈరోజు డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడ లో గతకొంత కాలంగా త్రాగునీటి పైప్ లైన్ గేట్ వాల్ రిపేరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కొబ్బనూరి నాగ శేషు మాట్లాడుతూ- ఎల్లారెడ్డిగూడ ప్రజలు గేట్ వాల్ పనిచేయక, తీవ్ర ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఈ సమస్య తెలుసిన వెంటనే తాను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా కాలయాపన చేయడంతో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి వివరించగా వారు వెంటనే స్పందించి ఎల్లారెడ్డిగూడ వాసులకు అసౌకర్యం కలగకుండా గేట్ వాల్ బాగుచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించడంతో సంబంధిత అధికారులు ఈరోజు గేట్ వాల్ రిపేరు చేశారన్నారు.తమ సమస్య తెలిపిన వెంటనే స్పందించి గేట్ వాల్ బాగుచేయించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి మరియు తమకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా నిలిచే కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషుకి ఎల్లారెడ్డిగూడ గ్రామ వాసులు ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణా



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో సకుర్ లింగంపల్లి గ్రామ సమీపంలో కృష్ణ పోలీసులు జరిపిన తనిఖీల్లో రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుబడ్డాయి. ఎస్ఐ నవీద్ తెలిపిన వివరాల ప్రకారం.. భీమా నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లా ఇసుక వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. నిబంధనలు అతిక్రమించి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్ ఐ నవీద్ తెలిపారు

# బండలేమూరులో ఉచిత

# పశు గర్భకోశవ్యాధి చికిత్సాశిబిరం



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశుగర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం బండలేమూరు గ్రామంలో నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బండ లేమూరులో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరంలో ఎదకు వచ్చిన పాడి పశువులకు కృత్రిమ గర్భాధారణ చేయడం, ఎదకు రాని పశువులకు చికిత్స చేయడం, గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించడం, లేగదూడలు దుడ్డేలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగినది. గ్రామ సర్పంచ్ పి.శ్రీనివాస్, వార్డ్ మెంబర్ జరుపుల కిషన్ రైతులు పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల పివిసి డాక్టర్ వనజ మంచాల మండల పశువైద్యాధికారిని సుధా రెడ్డి, ఎల్.ఎస్.ఏ శివ కుమార్, గోపాల మిత్ర సూపర్వైజర్ ఆర్ లక్ష్మయ్య, గోపాల మిత్రులు బి.మల్లేష్, బాబయ్య, శ్రీనివాసు, పశు వైద్య సిబ్బంది ఓఎస్ .రాజు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి

## వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

## 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి

## విస్తృత ప్రచారం





**మరిపెడ అక్షర విజేత ఫిబ్రవరి 4:-** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రగతి శ్రీపాల్ రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓటర్లు ను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన తరువాత పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. వార్డులో డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, పేదల సంక్షేమ పథకాలు వంటి మౌలిక సదుపాయాలపై దృష్టి సా రిస్తామని హామీ ఇచ్చారు.ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని, ప్రజల సహకారంతో వార్డును ఆదర్శవం తంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద, మధ్యత రగతి వర్గాలకు మేలు చేస్తున్నాయని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. వార్డులో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం ఉందని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపేందర్ రాంపురం గ్రామ సర్పంచ్ పెల్లి శ్రీనివాస్ రెడ్డి మహేష్ బిక్షపతి రాజేందర్ పొన్నం విజయ్ అన్వేష్ తదితరు లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం





పటిష్ట బందోబస్తును కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి సమీక్షించిన సీపీ గౌష్ ఆలం.

**అక్షర విజేత చొప్పదండి :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 5న కరీంనగర్ జిల్లా, చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ శివారులో పర్యటించనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పోలీస్ కమిషనర్ (సీపీ) క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. గుమ్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం, హెలిపాడ్ పార్కింగ్ స్థలాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులను ఆదేశించారు. పటిష్ట బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి, సీపీ మ్యాప్ ద్వారా రూట్ మ్యాప్ విధులను వివరించారు. ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా భారీ పోలీస్ మోహరింపును ఏర్పాటు చేసినట్లు సీపీ స్పష్టం చేశారు.



డ్రోన్ నిఘా: సభా ప్రాంగణం మరియు చుట్టుపక్కల ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ మరియు పార్కింగ్:సభకు వచ్చే భారీ జనం మరియు వాహనాల దృష్ట్యా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ట్రాఫిక్ విభాగాన్ని ఆదేశించారు. సభా ప్రాంగణంలో బారికేడ్ల నిర్మాణం, ప్రజల రాకపోకల మార్గాలను పరిశీలించి, భద్రతా ప్రమాణాల మేరకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు రెవెన్యూ, ఫైర్, ఆర్ అండ్ బి , ఫారెస్ట్, వైద్య, ఎక్సైజ్, మరియు ఐ అండ్ పిఆర్ విభాగాల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పరకాల మున్సిపాలిటీ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వలన పరకాల పట్టణం అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురైనది

పరకాల పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నాం



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** బుధవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మూడవ వార్డు అభ్యర్థి శ్రీమతి పోరండ్ల మౌనిక వేణు మరియు 4వ వార్డు అభ్యర్థి ఏకు దివ్య విద్యాసాగర్ 16 వ వార్డు అభ్యర్థి బండి శ్రీధర్ గెలుపునకై టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి గారితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి దూరమైన పరకాల పట్టణం నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో మంచినీటి వ్యవస్థ, సిసి రోడ్, డ్రైనేజ్ వ్యవస్థతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి, సంక్షేమం, ముసుగులో దోచుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డ్స్, ఉచిత బస్సు ప్రయాణం,500రూ గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,తదితర సంక్షేమ పథకాల అమలు పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నామన్నారు.పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని,ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్, సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

# అభివృద్ధి చేసింది మేమే.. గెలిచేది మేమే



**అక్షర విజేత చొప్పదండి :** చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న చొప్పదండిని మున్సిపల్ గా అప్గ్రేడ్ చేసి అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీ అని ఇప్పుడు జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో చొప్పదండి మున్సిపల్ పై ఎగిరేది బీఆర్ఎస్ పార్టీ జెండా అని మాజీ ఎమ్మెల్యే శంకర్ రవిశంకర్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. చొప్పదండి పట్టణంలోని రెండో వార్డ్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాదూరి సరోజన కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,గెల్లు శ్రీనివాస్ యాదవ్లు పాల్గొని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ గా అప్గ్రేడ్ చేసి కోట్లాది నిధులు వెచ్చించి చొప్పదండి పట్టణమును అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్న బీఆర్ఎస్ పార్టీ హయాంలో నిర్మాణం చేసిన సెంటర్ లైటింగ్ పనులను, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పూర్తి చేయడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో చొప్పదండి పట్టణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వార్డుల ఇన్చార్జిలకు అవగహన సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ బీఫామ్ పొందిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. అందరు సయన్వయంతో పని చేసి చొప్పదండి పట్టణంలో గులాబి జెండా ఎగురవేయాలని సూచించారు. ప్రతివార్డులలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించి ఓట్లు అభ్యర్థించాలాని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు బత్తిని సంపత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాదూరి శ్రీనివాస్, నాలుమాచు రామకృష్ణ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, ఎండి జహీర్, నాయకులు పోరండ్ల నితీష్, పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్,బీసవేణి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బీజేపీ అభ్యర్థి..

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీకి మరో భారీ షాక్ తగిలింది.



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల మున్సిపాలిటీ 14వ వార్డు బీజేపీ అభ్యర్థి బొల్లెడ్ల సుష్మ కృపేందర్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ల సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పరకాల పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందించిన పారదర్శక పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు సుష్మ కృపాకర్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. పరకాలలో బిఆర్ఎస్ బలం రోజురోజుకు పెరుగుతుందని, ఇతర పార్టీల నాయకులు స్వచ్ఛందంగా బిఆర్ఎస్‌లో చేరడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వన దుర్గాదేవిని దర్శించుకున్న కలెక్టర్ రాహుల్ రాజ్



**అక్షరవిజేత,పాపన్నపేట :** ఏడుపాయల శ్రీ వన దుర్గాదేవి అమ్మవారిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ శ్రీనివాసరావు లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ కు ఆలయ ఈఓ వీరేశం, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వనదుర్గాదేవి అమ్మవారి ఆలయ గర్భాలయంలో వన దుర్గామాతకు కుంకుమార్చన, వివిధ విశేష పూజలును నిర్వహించారు. ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయ ఈఓ వీరేశం అమ్మవారి ప్రసాదాలను కలెక్టర్, ఎస్పీ లకు అందజేశారు. ఆలయ ఈఓ వీరేశం ఆలయ మర్యాదలతో కలెక్టర్, ఎస్పీ లకు శాలువాలు కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఆలయ అర్చకులు అమ్మవారి అనుగ్రహాన్ని అందజేసి ఆశీర్వదించారు.

# 2 వ వార్డు కౌన్సిలర్ గా ఆశీర్వదించండి

ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ జోగుల వినయశీల....



**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణంలోని ఇంద్రనగర్ 2 వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జోగుల వినయశీల బుధవారం ఇంటింటి ప్రచారంలో మీ అమూల్యమైన ఓటు మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని 2 వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా జోగుల వినయశీల ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అమలవుతాయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేవు 6 గ్యారెంటిలను పక్కనపెట్టి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆమె తెలిపారు.వార్డు మార్పు మరియు అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యమని ప్రజలందరూ భారీ మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ధైర్యంతోనే క్యాన్సర్ జయించవచ్చు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

జన్యుపర మహమ్మారిని ముందే గుర్తించాలి

కాలుష్యం, ఆహార కల్తీ పదార్థాలతో జాగ్రత్త



**అక్షర విజేత మహేశ్వరం :** జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లు, ఇన్ఫెక్షన్లు, జన్యుపరమైన వ్యాధులతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ కెమిస్ట్రీ అధ్యాపకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఇవాళ అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కేఎల్ఆర్ , మాట్లాడారు. భవిష్యత్ లో చిన్న,పెద్ద తేడా లేకుండా అత్యంత ప్రమాదకరంగా క్యాన్సర్ మహమ్మారి విజృంభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తిస్తే... ట్రీట్ మెంట్ ద్వారా నయం చేయవచ్చన్నారు. క్యాన్సర్ బారిన పడ్డ ఎంతో మంది ప్రముఖులు సైతం ధైర్యంతో ఎదుర్కొని... ఇతర రోగులకు ఆదర్శంగా నిలిచారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్వో నివేదిక ప్రకారం పర్యావరణ కాలుష్యం, ఆహార, జీవన శైలిలో మార్పుల వల్ల 37శాతం క్యాన్సర్ సంభవిస్తుందని కిచ్చెన్నగారు తెలిపారు. 5 క్యాన్సర్లు అత్యంత ప్రమాదకరంగా మారాయని... క్రమం తప్పకుండా పరీక్షలు, వ్యాయమం చేయాలని సూచించారు. పొగాకు ఉత్పత్తులు, మద్యపానం, ఆహార కల్తీకి దూరంగా ఉండాలి.

# కోతుల సమస్యకు పరిష్కారం రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్



**అక్షర విజేత :** తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆయన సహకారంతో కోతులను పట్టించే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బోన్లలో కొన్ని కోతులు, మిగిలిన కోతులను ఏ విధంగా సురక్షితంగా పట్టుకోవాలని విషయంపై కోతులను పట్టే సిబ్బందికి అవసరమైన సూచనలను, మార్గ నిర్దేశం చేశారు. కోతుల వల్ల పంటలు, ఇండ్లపై నష్టం జరుగుతుండడంతో గ్రామస్తులు నెలకొన్న ఆందోళన తగ్గించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమల వెంకటేశం, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# 29వ వార్డులో బీజేపీ అభ్యర్థి కోడి రమేష్ విస్తృత ప్రచారం



**అక్షర విజేత బెల్లంపల్లి :** 29వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోడి రమేష్ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రచార సమయంలో అక్కడి ప్రజలు మాట్లాడుతూ, ఇప్పటివరకు ఉన్న కౌన్సిలర్ తమ వార్డు అభివృద్ధికి సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని, ప్రజా సమస్యలపై స్పందన లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల వెంట నిలబడి, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే నాయకుడు తమకు కావాలని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిగా కోడి రమేష్‌ను కౌన్సిలర్‌గా చూడాలనే ఆకాంక్షను ప్రజలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోడి రమేష్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని అన్నారు. స్వార్థం లేకుండా, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, పార్టీ బాధ్యతలను కూడా ప్రజా సేవతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. ప్రతి క్షణం ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కోడి రమేష్ ప్రచారానికి వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# మండల ఎంపీఓకు మండలం సర్పంచులు వినతి పత్రం అందజేత



**అక్షర విజేత గజ్వేల్ :** ప్రభుత్వ పథకాలు,ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ పత్రాలు గ్రామాలలో ప్రోటోకాల్ పాటించకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందజేయడం సరికాదని,మండల కేంద్రంలోని గ్రామాలలో పథకాల అమలులో గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ కార్యకర్తలే నిర్వహించటం తగదని,మర్కుక్ సర్పంచుల ఫోరం అద్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ ఆద్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ అమీన బానుకు బుధవారం సర్పంచులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం ఉపాద్యాక్షులు కాసుల కొండల్ రెడ్డి,బుర్జికింది భారతిశ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి నారన్నగారి కవిత రామ్మోహన్ రెడ్డి,కార్యదర్శి బుల్లె రాణి మల్లేశం,సభ్యులు నరిగే సత్తమ్మ,రమేష్,దుబ్బాసి భావాని బాలకృష్ణ,గిల్క బాలనర్సయ్య,గడ్డం శ్యామల ప్రవీణ్ యాదవ్,రామరాజు,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్,నాయకులు సుధాకర్ రెడ్డి,బబ్బూరి శ్రీనివాస్ గౌడ్,కరుణాకర్,రాజు,శ్యాం కుమార్,మ్యాకల శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులకు అవగాహన సదస్సు



**అక్షర విజేత చొప్పదండి :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ జితేందర్ రెడ్డి అదనపు కలెక్టర్ హైదరాబాద్ మనోహర్ ఎక్స్ ఆడిటర్ అబ్జర్వర్ జిల్లా ఎడిట్ అధికారులు మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులకు ఎలక్షన్ ఖర్చుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ఖర్చులు పోటీచే అభ్యర్థులు పాటించవలసిన నిబంధనలు సూచనలు పుస్తకాలను అందించారు

# హామీల అమలులో విఫలం కారణంగానే చొప్పదండిలో సీఎం రేవంత్ రెడ్డి సభ

బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్



**అక్షర విజేత చొప్పదండి :** కొత్తగా ఏర్పడినటువంటి మున్సిపాలిటీలో బిజెపి గెలుస్తుందని భయంతో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సభ పెట్టడం కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు తనానికి ఒ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరుకు నిదర్శనం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు కౌలు రైతులకు రైతు భరోసా , రైతుబంధు, వృద్ధాప్య పెన్షన్ , నిరుద్యోగ భృతి మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, మహిళలకు లాప్టాప్ లు స్కూటీలు ఇచ్చిన తర్వాతనే ఎన్నికల్లో ఓటు అడగాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ డిమాండ్ చేశారు

# భద్రాచలంలో రామకోటి రామరాజుకు ఘన సన్మానం

3క్వింటాల్ల గోటి తలంబ్రాలు (వడ్లను) అందజేత

తెలంగాణ రాష్ట్రం నుండి 4వ సారి రామకోటి సంస్థకు అవకాశం

రామకోటి రామరాజును భక్త రామదాసుగా కీర్తించాము

భద్రాచల దేవస్థాన ఏఈవో శ్రవణ్ కుమార్



**అక్షర విజేత గజ్వేల్ :** భద్రాచలంలో సీతారాముల కళ్యాణంలో గోటితో ఓలిచిన వడ్లనే వాడడం ఆనవాయితీ యంత్రాలను వాడారు. ఈ గోటి తలంబ్రాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థకు 4వ సారి చోటు కల్పించారు. బుధవారం నాడు 3క్వింటాల్ల వడ్లకు ప్రత్యేక పూజలు జరిపి రామకోటి రామారాజును ఘనంగా సన్మానించారు భద్రాచల దేవస్థాన ఏఈవో శ్రవణ్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపర రామదాసుగా రామకోటి రామరాజును గతంలోనే కీర్తించామన్నారు. గత 3దశాబ్దాలుగా రామ నామాన్ని ప్రతి భక్తునిచె, చదువు రాని వారిచే కోట్లాది సంఖ్యలో రామ నామాలను లిఖింపజెపించడం అభినందనీయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే రామానమ స్మరణ చేయించి గోటితో వడ్లను ఓలిపించి భక్తితో 3సార్లు కల్యానానికి అందించారన్నారు. గోటి తలంబ్రాలు అందజేసే బృహత్తర కార్యక్రమం చేబట్టి పలువురుకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ గోటి తలంబ్రాల కార్యక్రమంలో మమ్మల్ని బాగా స్వాములుగా చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ భక్తుల కోరిక మేరకు త్వరలోనే కోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం చుట్టబోతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

